ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
శనివారం 15-11-2025 పేజీలు : 16






జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ఘన విజయం సాధించిన సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి అభినందనలు తెలియజేసిన మంత్రులు, పార్టీ నాయకులు

# వందల ఎకరాలు హాం ఫట్..
# వేల కోట్లల్లో ఆదాయం..!!

- కీసర అర్డీవో కనుసన్నల్లో భూ కబ్జాలు..?
- కబ్జాలు ప్రోత్సహించిన ఆర్డీవో కు పదోన్నతా....?
- సాదాబైనాల పేరుతో అసలు భూమికి ఎసరు పెట్టిన వైనం....
- విజిలెన్స్ రికార్డులు ఉన్నా% పదోన్నతి ఎవరి దయతో...?
- ముఖ్యమంత్రి మనిషే అండ ఉండగా. కోర్టు తీర్పులు సహితం బేఖాతర్...!!
- అర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి అక్రమాలు అన్నిన్ని కావయ్యా..?
- కీసర ఆర్డీవో పై విజిలెన్స్ దర్యాప్తు చేయాలి : బక్క జడ్సన్, మాజీ ఏఐసీసీ సభ్యులు





16 లో...



కీసర ఆర్డీవో ఫైల్ ఫోటో

మేడిపల్లి / మేడ్చల్ జిల్లా, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : కీసర, శామిర్ పేట, మేడ్చల్, మేడిపల్లి ప్రాంతాల్లో మళ్లీ భూమాఫియాలో ప్రభుత్వ అధికారుల పాత్ర చర్చకు తెరలేపింది. ఇటీవలి కాలంలో శామిర్‌పేట మండలంలోని బొమ్మరాసిపేట, చుట్టుపక్కల గ్రామాల్లో జరుగుతున్న భూ కబ్జాల నేపథ్యంలో కీసర అర్డీవోగా పని చేసిన వెంకట ఉపేందర్ రెడ్డి పేరు మరోసారి వినిపిస్తోంది. భూముల అసలు రికార్డులు, కోర్టు తీర్పులు, పాత పహాణీలు ఏవీ లెక్కచేయకుండా సాదాబైనాలు, లోటీ జాబితాలు అంటూ తయారుచేసి అసలు భూ యజమానులకు ఇబ్బందులు కలిగించాడని స్థానికులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. వెంకట ఉపేందర్ రెడ్డి వ్యవహారశైలి అధికార దుర్వినియోగం, భూ మాఫియాలకు సహకారం, కోర్టు ఆదేశాల్ని పట్టించుకోకపోవడం, విజిలెన్స్ రికార్డులను నిర్లక్ష్యం చేయడం వంటి ఆరోపణలతో తిరిగి చర్చకు వచ్చింది.

## డిసెంబర్ 8న ప్రజా ప్రభుత్వ రెండో వార్షికోత్సవం



15 లో...

హైదరాబాద్, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర) : కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వివిధ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. ఈ సమీక్షలో ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా Telanaga Rising Global Summit- 2025 నిర్వహించుకుంటున్నాం. డిసెంబర్ 8 న ప్రజా ప్రభుత్వ రెండో వార్షికోత్సవం వైభవంగా నిర్వహించాలి అంటూ డిసెంబర్ 9 న Telanaga Rising-2047 పాలసీ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించుకోబోతున్నామని స్పష్టం చేశారు.

.తెలంగాణ భవిష్యత్ కు రోడ్ మ్యాప్ రూపొందించుకోబోతున్నాం , పాలసీ ఆధారంగానే భవిష్యత్ నిర్ణయాలను తీసుకునేందుకు వీలుంటుందని తెలిపారు. పాలసీ డాక్యుమెంట్ తో పెట్టుబడిదారులకు ఒక స్పష్టత వస్తుందని, శాఖలవారీగా పాలసీలకు సంబంధించి సమ్మిట్ లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి .ఈ నెలాఖరులోగా శాఖల వారీగా పాలసీ డాక్యుమెంట్ సిద్ధం చేయాలి. ఈ గ్లోబల్ సమ్మిట్‌కు వివిధ దేశాల

## అయ్యప్ప ఆశీస్సులు అందరి మీద వుండాలి

### - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర):అయ్యప్ప ఆశీస్సులు అందరి మీద వుండాలి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మల్లాపూర్ లో జరిగిన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మారెడ్డి , బి ఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రూ1 కోటి 50 లక్షల అభివృద్ధి పనుల శంకుస్థాపన

### ఎమ్మెల్యే బండారి, కార్పొరేటర్ బన్నాల

### - ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం : ఎమ్మెల్యే బండారి, కార్పొరేటర్ బన్నాల

4 లో...

## గంభీరావుపేటలో అంగన్వాడి కేంద్రం ప్రారంభం

### అంగన్వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- -తల్లి పోషకాహారం తీసుకోవాలి
- -కుటుంబంలోని అందరూ ఆరోగ్యంగా ఉంటారు
- -ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

4 లో...



# పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా సీఎం సహాయనిధి

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.
- లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.
- 12 మంది లబ్ధిదారులకు ఐదు లక్షల ఇరవై ఏడు వేల రూపాయల చెక్కుల పంపిణీ.



నందిగామ:నవంబర్ 14(విజన్ ఆంధ్ర న్యూస్): పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా సీఎం సహయనిధి అని, సీఎం సహాయ నిధి పేదప్రజలకు ఒక వరమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.షాద్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 12 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి మంజూరైన ఐదు లక్షల ఇరవై ఏడు వేల రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులను నందిగామ మండలానికి చెందిన పలు గ్రామాల లబ్ధిదారులకు శుక్రవారం షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందన్నారు.ఆరోగ్య శ్రీ లో వర్తించని వ్యాధులకు,ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్సకు అవసరమైన ఆర్థిక సహాయం బాధితులకు అందిస్తోందని తెలిపారు.ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

## సహకార వారోత్సవాల్లో భాగంగా తుంగతుర్తి రైతు సేవా సంఘంలో జెండా ఆవిష్కరణ




తుంగతుర్తి నవంబర్ 14( విజన్ ఆంధ్ర) సహకార సంఘాల వారోత్సవాల సందర్భాన్ని పురస్కరించుకొని తుంగతుర్తి రైతు సేవా సహకార సంఘం కార్యాలయంలో ఈరోజు ఘనంగా జెండా ఆవిష్కరణ జరిగింది. రైతు సేవా సంఘం అధ్యక్షుడు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) నిర్వాహక మండలి సభ్యుడు గుడిపాటి సైదులు జెండాను ఎగరవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన సహకార వ్యవస్థ రైతు బలపత్రమని, పరస్పర సహకారంతోనే గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం, సభ్యుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంఘం మరింత సేవలు అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు.

సహకారం, సమగ్ర అభివృద్ధి లక్ష్యాల సాధనలో సంఘం పోషిస్తున్న పాత్రను ఈ సందర్భంగా నాయకులు ప్రత్యేకంగా ప్రస్తావించారు

ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు మోడెం శ్రీలత, పెండెం యాదగిరి, రామచంద్రు, బిక్షంరెడ్డి, రామనర్సమ్మ, ఇదప్ప, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే సొసైటీ కార్యదర్శి యాదగిరి, సభ్యులు మహేశ్, ఉమేష్ సహా పలువురు రైతులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కాంగ్రెస్ శ్రేణుల విజయోత్సవ వేడుకలు



మందమర్రి, నవంబర్ 14(విజన్ ఆంధ్ర) జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 24 వేల పైచిలుకు ఓట్లతో గెలుపొందారు.ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని రామకృష్ణాపూర్ పట్టణ ఎన్ఎస్ యుఐ,కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలను స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి చిత్రపటాలకు పాలాభిషేకం,బాణ సంచ పేల్చి,స్వీట్స్ పంపిణీ చేశారు.అనంతరం పిసిసి సభ్యులు పిన్నింటి రఘునాథ రెడ్డి,అధికార ప్రతినిధి ఓడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ గత మూడు పర్యాయాలు బిఆర్ఎస్ పార్టీ గెలిచిన జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కానరాని నియోజకవర్గంలో ఇంచార్జిగా మంత్రి వివేక్ వెంకటస్వామి,పొన్నం ప్రభాకర్,తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ లో సమస్యల మీద జనంలోకి వెళ్లి, ఆటంకాలను అధిగమిస్తూ, అభివృద్ధి అడ్డుపడుతున్న అవరోధాలకు తక్షణ పరిష్కారాలను చూపుతూ ఓటర్లను ఆకర్షించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, శ్రేణులకు ఈ విజయం చిరస్మరణీయమని కొనియాడారు.భవిష్యత్తు లో అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యుఐ,యూత్ కాంగ్రెస్ నాయకులు మొకినపెల్లి రామకృష్ణ, రామ్ సాయి, బోనగిరి రవీందర్,కుర్మ సిద్దు,లెక్కల అనిల్,రవి,కాంగ్రెస్ పార్టీ నాయకులు గాండ్ల సమ్మయ్య, మున్సిపల్ మాజి వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి,ఎర్రబెల్లి రాజేష్,మెట్ట సుధాకర్,పలిగిరి కనకరాజు,లాడెన్,ఉప్పుల సురేష్,బొద్దుల ప్రేమ్ సాగర్,కుర్మ సురేందర్, నాగుల రాజు, సంఘ తిరుపతి, సంఘ రవి,నక్క శ్రీను,ఉటూరి రాజనర్సు, ప్రభాకర్, మారేపెల్లి రాజయ్య, పుష్ప కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏ కార్తీక మాసం చివరి రోజు ప్రత్యేకం

బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి) నవంబర్ 14 : నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కేంద్రంలోని స్వయంభు లింగమయ్య క్షేత్రం భక్తులకు కొంగు బంగారంగా ఉంది.

“అల్లకొండ పూరి రమ్య నాగై: నవభి రవృత %

తత్రైష తు మహా యోధ: అల్లెయ్య, కొండైయ్య శిలా రూపహ: ప్రతిష్ఠిత

1059 ఏర్పడ్డ నాటి అల్లకొండ నేటి బాల్కొండ అనేక పవిత్ర దేవాలయాలకు ప్రసిద్ధి చెందింది, ఈ ప్రాంతం గోదావరి నదికి దగ్గరగా ఉంది.బాల్కొండ లో ఐదు ఆలయాలకు ప్రసిద్ధి శ్రీ నిమిషంభ దేవి ఆలయం,విసాలు ఇచ్చే వీరాంజనేయ స్వామి ఆలయం, శ్రీ పడాల లక్ష్మి నర్సింహా స్వామి ఆలయం,

శ్రీ సీతారాముడు మరియు లక్ష్మణుడు అడవిలో నివసించి ఈ ప్రాంతంలోని కుస్తాపురం చేరుకుని ఇసుక లింగాన్ని ప్రతిష్టించిన పవిత్ర భూమి.

వృక్ష శివమయం వాతి వాయుమేవ నిరంతరం !

యత ఉత్వాస నిశ్వాసౌ భజత : శివమేవ మే !!

ఇక పోతే 60 సంవత్సరాల క్రితం (23-01 -1965) న పూర్వ అల్లకొండ ఏ బాల్కొండకు 2 కిలోమీటర్ దూరంలో ఉన్న వ్యవసాయ క్షేత్రంలో రామేయ్య అనే రైతు నాగలి పట్టి భూమిలో పోలం దున్నే సమయంలో కాడి ఎద్దులు ఆకస్మాతుగా ఆగి పోవడంతో రామేయ్య కాడే ఎద్దుల్ని ముందుకు పోవాలని ముళ్ళ కర్రతో దండిస్తూ ఉండగా “ అంభా “ అంటూ రెండు ఎద్దులు కూర్చుండిపోయాయట దీంతో రామేయ్య రైతు అరక దిగి నాగలిని పరిశీలించగా “ లింగాకారంలో “ ఉన్న లింగాన్ని నాగలి పట్టుకొని ఉందని గ్రహించి దాని తొలగించాలని విశ్వ ప్రయత్నం చేయగా ఆ రోజు మిట్ట మధ్యాహ్నం కావడంతో రామేయ్య అలసిపోయి పక్కనే ఉన్న రావి, మర్రి, చేప చెట్టు కింద రామేయ్య సేద తీర్చుకొని నిద్రలోకి పోయాడట ఆ సమయంలో శివుడు రామేయ్య స్వప్నంలో వచ్చి నేను ఈ క్షేత్రంలో వెలుస్తూ ఉన్నానని నా



లింగాన్ని గణేష్,రెండు సర్పలు ఉన్న విగ్రహం తో పాటు ఆంజనేయ విగ్రహాలను రాబోయే ఉగాది రోజు వేదమంత్రాలు మధ్య పున: ప్రతిష్టించాలని రామేయకు శివుడు ఆదేశించడంతో ఇదే విషయాన్ని రామేయ్య గ్రామం లోని పెద్దలకు, మరియు వేద పండితులకు వివరించగా 1965 ఉగాది రోజున భక్తజన సభ్యులతో కలిసి ఉగాది పర్వదినాన “ శావ “తో ఊరేగింపుగా తీసుకువచ్చి స్వయంభు లింగాన్ని, గణేష్, నాగసర్ప, ఆంజనీయ విగ్రహ ప్రతి స్థాపన చేసున్నట్లు పూర్వ పెద్దల ద్వారా తెలిసిందని ప్రస్తుత ఆలయ పూజారి శ్రీ శ్రీ శ్రీ గణేష్ జోషి తెలి యజేశారు. ఇదే ఆనవాయితి ని శ్రీశ్రీశ్రీ కీర్తిశేషులు శ్రీశ్రీశ్రీ మారుతి జ్యోతి ఆదేశాలతో ప్రతి సంవత్సర%శీ% ఉగాది రోజున పూర్వ బాల్కొండ అశేషా భక్తుల భజనలతో “శావ “ను ఊరేగింపు గా లింగమయ్య ఆలయానికి తీసుకువచ్చి ఇక్కడే ఐదు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహిస్తు న్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు గుట్ట పక్క గంగకిషన్ తెలియ జేశారు. ఈ ఆలయము లో స్వయంభు లింగమయ్య గా వెలిసిన లింగమయ్య భక్తులకు కొంగు బంగారం గా ఉందని, ఇక్కడికి వచ్చే భక్తులు నమ్ముతా రని,ప్రతి ఏడాది ఉగాది మరియు మహాశివరాత్రి లో ఐదు రోజుల పాటు ఉత్సవాలు జరుగుతా యని ఈ ఉత్సవాలలో ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ ఇతర రాష్ట్రాల నుండి భక్తులు వస్తుంటా రని ఆయన తెలియజేశారు.ఇదిలా ఉండగా ఈ ఆకలయాన్ని 2023 లో పుణ:ప్రతిష్ట కార్యక్రమాన్ని విదేశాల్లో ఉద్యోగాలు చేసు కుంటున్న బాల్కొండ కు చెందిన భక్తులు ఆర్థిక సహాయంతో ఆలయాన్ని పునర్ పున నిర్మాణం చేశారని అధ్యక్షులు గుట్టపక్క గంగకిషన్ తెలియజేసారు.అలాగే ఆలయ అభివృద్ధికి లింగమయ్యా ఆలయ పాలక మండలి సభ్యు లైన తోట నాగన్న,అచ్చరం గంగారం, అద్వల జిలేందర్, కాల గంగా కిషన్,ఎల్లాయి రాజేశ్వర్, పేంటు చిన్న నరసయ్య, అంబటి నాగన్న,పాద్దే అరవింద్.సహాయ సహకారాలతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు అధ్యక్షులు గుట్టపక్క గంగకిషన్ తెలియ జేశారు. స్వయంబు లింగామయ్య ఆలయ చరిత్రను బాల్కొండకు చెందిన శ్రీ సోమ క్షత్రియ “నఖాష్” కులానికి చెందిన బ్రహ్మ రౌతు నర్సింగ్ రావు 2024లో రచించిన “ అల్లకొండ ఊరు ఉధ్భవం – ఐదు ఆలయా లకు ప్రసిద్ధి “ పుస్తకంలో పేజీ నేం 224, 225 పేజీలో స్వయంబు లింగ మయ్య ఆలయ చరిత్ర గురించి వివరించడం విశేషమని ఆయన వివరించారు.

## స్వయంబు లింగమయ్యా కు పోటేత్తుతున్న మహిళా మణులు

### అన్నదానాలు

స్వయంభూ శ్రీ లింగమయ్య ఆలయంలో 2015 నుండి 2025 వరకు ప్రతి సంవత్సరం మహా శివరాత్రి రోజుల్లో ఐదు రోజుల పాటు ఆలయానికి వచ్చే భక్తులకు మా నాన్నగారు కీ, శే,భూసం రాములు ఆదేశంతో ప్రతి సంవత్సరం శివరాత్రి పర్వదినాల్లో దాదాపు 3000 మందికి అన్నదానం చేస్తున్నట్లు భూసం సత్యనారాయణ తెలియజేశారు.

### కార్తీకమాసం లో విశేష పూజలు

కార్తీకమాసం అంటేనే మహిళలకు చాలా ప్రియమైనది. ప్రతి ఉదయం సూర్యోదయానికి ముందు మరియు సాయంత్రం సూర్యాస్తమయం తర్వాత, వివిధ ప్రాంతాల నుండి మహిళలు తమ ఇళ్ల నుండి మంగళ ఆరతును మోసుకుని ఆలయానికి వస్తారని స్వయంభు లింగమయ పూజారి శ్రీ శ్రీ శ్రీ గణేష్ మహారాజ్ అన్నారు.

# పేదల సొంతింటి కలను సాకారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- ఇందిరమ్మ రాజ్యంలోనే సభండా వర్గాల అభివృద్ధి.
- షాద్ నగర్ ఎమ్మెల్యే,ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్.
- నందిగామ మండలంలో పలు ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశల్లో పాల్గొన్న ఎమ్మెల్యే.
- నర్సాప్పగూడా లో హైమాక్స్ లైట్ల ప్రారంభం.

నందిగామ:నవంబర్ 14(విజన్ ఆంధ్ర న్యూస్) : పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేసిందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని,ఇందిరమ్మ రాజ్యంలోనే సభండా వర్గాలు అభివృద్ధి చెందుతున్నాయని షాద్ నగర్ ఎమ్మెల్యే,ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు.రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి నందిగామ మండలంలో అర్హులైన నిరుపేదలకు నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి శుక్రవారం షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై మండల పరిధిలోని మొద్దళ్ల గూడ,నర్సాప్పగూడా గ్రామలల్లో స్థానిక నాయకులతో కలిసి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.అదేవిధంగా నర్సాప్పగూడా గ్రామంలో హైమాక్స్ లైట్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్య పడుతుందని,పేదలకు న్యాయం జరుగుతుందని,అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు.సుస్థిర పాలన అందించే దిశగా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన కోన సాగుతుందని సుస్థిర పాలన కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యపడుతుందని అన్నారు.ఇల్లు మంజూరు కాని వారికి తరువాత ఖచ్చితంగా మంజూరు అవుతుందని ఎవరు ఆందోళన చెందొద్దని తెలిపారు.గత ప్రభుత్వం పదేళ్లపాటు డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో కాలయాపన చేసిందని,కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన పార్టీలకు అతీతంగా సంవత్సరంలోపే డబుల్ బెడ్ ఇండ్ల ప్రక్రియ ప్రారంభించడం చాలా సంతోషమని దీనివలన పేదలకు ఐదు లక్షల ఆర్థిక సహాయం అందుతుందని తద్వారా పేదల సొంతింటి కల సాకారం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జంగా నర్సింహ యాదవ్,మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్,నాయకులు కావలి కృష్ణ యాదవ్,కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి,చించేటి కృష్ణ గౌడ్, చాకలి నర్సింహ,పిట్టల రాములు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘల నాయకులు కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## మత్స్యకారుల అభివృదే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం..

### ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో.. చేప పిల్లల పంపిణీ..

ఇల్లందు, నవంబర్ 15(విజన్ ఆంధ్ర) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పరిసరప్రాంత ముకుందాపురంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వర్తించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులు ఆర్థికంగా స్థిరపడేందుకు ఉచిత చేప పిల్లలను పంపిణీ చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ శుక్రవారం నాడు స్థానిక ముకుందాపురంలో మత్స్యకార సొసైటీలకు ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తూ, మత్స్యకారులు చేప పిల్లలను అనారోగ్యానికి బలవకుండా వాటిని సంరక్షించి పోషించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభ్యున్నతికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, జిల్లా మత్స్య శాఖ అధికారి ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సహకార వ్యవస్థ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక ఎమ్మెల్యే జీఎస్సార్



రేగొండ 14 నవంబర్ ( విజన్ ఆంధ్ర) సహకార వ్యవస్థ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం 72 వ అఖిల భారత సహకార వారోత్సవాల సందర్భంగా రేగొండ మండలం మరియు గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామంలోనీ ప్రాథమిక సహకార కార్యాలయంలలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ సహకార వ్యవస్థ సహకారం అనేది అభివృద్ధికి ఆధ్యారం అని,సహకార వ్యవస్థ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలా నిలుస్తోందనీ అన్నారు. రైతు, కార్మికుడు, చిన్న వ్యాపారవేత్త వీరి అభివృద్ధిలో సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ప్రభుత్వం సహకార రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి పలు కార్యక్రమాలు చేపట్టింది. ప్రతి గ్రామంలో సహకార భావన పెంపొందితే ఆ గ్రామం ఆర్థికంగా ఎంతో బలపడుతుంది అన్నారు.సభ్యుల భాగస్వామ్యంతో నడిచే సహకార సంఘాలు పారదర్శకంగా,నమ్మకంగా పనిచేస్తే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి.పాలు, వ్యవసాయం, మార్కెటింగ్, రంగస్థాయి రుణాల విషయంలో సహకార సంస్థల సేవలు అమూల్యం.యువత ఈ రంగంలో ముందుకు రావాలి.ఆధునిక సాంకేతికతను అవలంబిస్తూ సంఘాలు తమ సేవలను విస్తరించాలి" అని చెప్పారు.సహకార వారోత్సవాలు మనకు సహకారం,ఐకమత్యం, సామాజిక బాధ్యతలను గుర్తు చేసే వేడుకలు. ఈ వారం సందర్భంగా అన్ని సంఘాలు ప్రజలకు మరింత దగ్గరగా సేవలందించాలి" అని పిలుపునిచ్చారు.

అనంతరం చెల్పూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించినారు.

ఈ కార్యక్రమంలో పి ఏ ఎస్ ఎస్ చైర్మన్ విజ్ఞాన్ రావు మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య అధికారులు కాంగ్రెస్ నేతలు ఇప్పకాల నరసయ్య మూడెం ఉమేష్ గౌడు పున్నం రవి మైన బిక్షపతి సంఘాల ప్రతినిధులు, ఆయా మండలాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు చారిత్రాత్మక విజయం

## సంక్షేమ పథకాలకు ప్రజల మద్దతు స్పష్టమైంది

### మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న



తుంగతుర్తి నవంబర్ 14( విజన్ ఆంధ్ర ) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన సంక్షేమ%-%అభివృద్ధి పథకాల ప్రభావం మరోసారి పెద్ద స్థాయిలో కనిపించింది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గతంలో ఎప్పుడూ లేని రీతిలో, సుమారు 25,000 ఓట్ల భారీ మెజార్టీతో ఘనవిజయం సాధించింది. ఈ సందర్భంగా తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, కొత్త రేషన్ కార్డులు, ఇంద్రమ్మ ఇండ్లు, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతుబంధు, మహిళలకు బ్యాంకు రుణాలు వంటి అనేక సంక్షేమ పథకాలపై ప్రజలు నమ్మకం ఉంచారని ఈ ఫలితంతో మరోసారి రుజువు అయింది అన్నారు.అలాగే జూబ్లీహిల్స్ ఓటర్లు కాంగ్రెస్ పార్టీ పనితీరును గమనించి, స్పష్టమైన తీర్పు ఇచ్చారని. ఈ చారిత్రాత్మక విజయానికి కారణమైన ప్రతి ఓటరుకూ, మా స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు కు పూర్తి మంత్రివర్గానికి, ఇంచార్జ్‌లకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం" అని వెంకన్న తెలిపారు.

# పత్తి చేను పనులకు తరలిస్తున్న బాల కార్మికుల వాహనాలు నిలిపివేత

## ముగ్గురు బాల కార్మికుల విముక్తి పాల్గొన్న బల్మూర్ ఎస్సై రాజేందర్

అచ్చంపేట నవంబర్ 14 (విజన్ ఆంధ్ర) నాగర్ కర్నూలు జిల్లా బల్మూర్ మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ముందు ఉన్న లింగాల-అచ్చంపేట ప్రధాన రహదారిపై శుక్రవారం పోలీస్ శాఖ మరియు కోనేరు సంస్థ ఆధ్వర్యంలో 18 సంవత్సరాల లోపు పిల్లలు బడి మానివేసి వివిధ ప్రవేటు వాహనాలలో పత్తి చేల పనికి వెళ్తున్నారు. ఇది గమనించిన పోలీసులు శుక్రవారం ఉదయం రహదారిపై ఎస్సై రాజేందర్ ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీలు నిర్వహించారు. ఇట్టి తనిఖీలో బల్మూర్ గ్రామానికి చెందిన ఇద్దరు ఓ బాలిక(17) మరో బాలుడు(17) ఇంటర్మీడియట్ కాలేజీకి వెళ్లకుండా పత్తి చేలకు ఆటోలో వెళుతుండగా వారిని వాహనాల నుండి కిందికి దించి వాహన డ్రైవర్ కు తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి పాఠశాలకు వెళ్లాలని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా కొల్లాపూర్ మండల పరిధిలోని కుడికిల్ల గ్రామానికి చెందిన బుల్లోరా వాహనంలో బాలిక (16) పత్తి చేలు పనికి తరలిస్తుండగా నిలుపుదల చేసి అట్టి బాలికకు మరియు తల్లిదండ్రులకు వాహన డ్రైవర్ కు కౌన్సిలింగ్ నిర్వహించి తిరిగి స్వగ్రామానికి పంపించడం జరిగింది. వాహనాలలో పిల్లలను పత్తి చేలకు తరలించినట్లయితే వాహన యజమానులపై కేసులు నమోదు చేస్తా నని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బల్మూర్ ఎస్సై రాజేందర్, హెడ్ కానిస్టేబుల్ కే స్వాములు.కోనేరు సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఆంజనేయులు. ఏరియా కోఆర్డినేటర్ జాకీర్ హుస్సేన్. శ్రీనివాస్ యాదవ్.కమ్యూనిటీ మోబిలైజర్ కల్పన

కానిస్టేబుళ్లు మయూరి. నరేష్. కృష్ణయ్య. తో పాటు తదితరులు ఉ న్నారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రాజేశ్వర రావు

సంగెం నవంబర్ 14 విజన్ ఆంధ్ర : మండలంలోని ఎల్గూర్ రంగంపేట గ్రామానికి చెందిన రెడ్డబోయిన సారమ్మ కుమారుడు ఇటీవల మృతి చెందాడు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే తక్కలపల్లి రాజేశ్వర రావు పరామర్శించారు.



# ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ఇల్లందు ఆర్యవైశ్య మహాసభ నాయకుల ఆహ్వానం..



## ఆర్యవైశ్యుల సేవలకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే..

ఇల్లందు, నవంబర్ 15 (విజన్ ఆంధ్ర) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు ఆర్యవైశ్య మహాసభ నాయకులు వనభోజనాల కార్యక్రమానికి నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్యను ఆహ్వానించారు. ఇల్లందు పట్టణంలో వాసవి మాత ఆశీస్సులతో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరము అంగరంగ వైభవంగా జరుపుకునే వనభోజనాల కార్యక్రమాన్నికి ముఖ్య అతిథిగా పాల్గొనవలసిందిగా ఆహ్వాన పత్రికను ఇల్లందు ఆర్యవైశ్య మహాసభ నాయకులు ఈ శుక్రవారం నాడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేకి అందజేశారు. ఈ సందర్భంగా మహాసభ నాయకులు మాట్లాడుతూ.. వనభోజనాలు సమాజ ఐక్యతకు, సాంప్రదాయాల పరిరక్షణకు, సేవాభావానికి ప్రతీకగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న ముఖ్యమైన వేడుక అని పేర్కొన్నారు. ఈసారి మరింత విస్తృతంగా, కుటుంబసభ్యతో ఆర్యవైశ్య బంధువులు పాల్గొనేలా ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని అభినందిస్తూ, వనభోజనాల మహోత్సవానికి తప్పకుండా హాజరవుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ మండల, పట్టణ, యువజన సంఘం అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ, నరేంద్రుల అను, జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, శ్రీ హరి హర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయం కమిటీ డైరెక్టర్ కందె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 1 కోటి 50 లక్షల రూపాయల అభివృద్ధి పనుల శంకుస్థాపన

## ఎమ్మెల్యే బండారి, కార్పొరేటర్ బన్నాల

## - ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం : ఎమ్మెల్యే బండారి, కార్పొరేటర్ బన్నాల



ఉప్పల్, నవంబర్ 14(విజన్ ఆంధ్ర): చిల్కానగర్ డివిజన్ లో పలు కాలనీలో బస్తీల్లో 1 కోటి 50 లక్షల రూపాయల వ్యయంతో చేపడుతున్న పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ డివిజన్లోని అజ్మత్ నగర్ కాలనీలో కోటి రూపాయల వ్యయంతో నూతన కల్వర్టు నిర్మాణ పనులు చేపడుతున్నామని,

సుమారు 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సీవరేజ్ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు.

కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చిల్కానగర్ హనుమాన్ టెంపుల్ నుండి దాస్ రేషన్ షాప్ వరకు, చిల్కానగర్ అవుట్ పోస్ట్ వెనకాల కల్లు దౌఖాన గల్లీ నుండి మెడిప్లస్ మెడికల్ షాప్ వరకు, చిల్కానగర్ శివాలయం నుండి బొడ్రాయి వరకు నూతన సీవరేజ్ పైప్ లైన్ కొరకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు.

ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతున్నామని, దశలవారీగా అభివృద్ధి పనులు చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని, త్వరగతిన పూర్తయ్యే విధంగా అన్ని చర్యలు చేపడతామని కొనియాడారు.

కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యులు ముఖ్యంగా కాలనీ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గంభీరావుపేటలో అంగన్వాడి కేంద్రం ప్రారంభం



గంభీరావుపేట నవంబర్ 14 ( విజన్ ఆంధ్ర)గర్భిణులు, బాలింతలు, పిల్లలు అంగన్వాడీ కేంద్రాలను వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. గంభీరావుపేటలో రూ. 14 లక్షల నిధులతో నిర్మించిన అంగన్వాడీ కేంద్రాన్ని శుక్రవారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇంచార్జ్ కేకే మహేందర్రెడ్డి తో కలిసి ప్రారంభించారు. అంగన్వాడిల్లో చదివే విద్యార్థులకు కుట్టించిన యూనిఫాంలను, పోషకాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రతి చిన్నారికి సమీప అంగన్వాడీ కేంద్రాల్లో చదవాలని, కేంద్రాల్లో అందించే కోడి గుడ్లు, బాలామృతం, అన్నం ఇతర పోషకాహారాన్ని వారికి తినిపించాలని సూచించారు. ఆరోగ్యంగా ఉన్న పిల్లలు ఆటల్లో, చదువులో రాణిస్తారని వివరించారు. పిల్లలు బడి బయట ఉండవద్దని, రోజూ అంగన్వాడీ కేంద్రాలకు రావాలని, చేతులు శుభ్రం చేసుకోవాలని, తినాలని, ఆదుకోవాలని సూచించారు. పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి, అంగన్వాడిలో మూడు నెలలపాటు పోషకాహారం ఇవ్వాలని ఆదేశించారు. గర్భిణులు, బాలింతలు మునగ ఆకు, నువ్వులు, ఇతర కూరగాయలు, కోడి గుడ్లు, పాలు ఆహారంలో భాగం చేసుకుంటే మందులు అవసరం ఉండదని స్పష్టం చేశారు. ప్రతి ఇంట్లో మహిళలు పోషకాహారం తీసుకోవాలని, వారు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం అంతా బాగుంటుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్, అంగన్వాడీ టీచర్లు తోపాటు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బోధన్ పట్టణంలోని రాకసిపేట్‌లో నీటి సరఫరాలో అంతరాయం...

బోధన్, నవంబర్ 14(విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని రాకసిపేట్ లో ఉన్న 12.22 ఎం ఎల్ డి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లో ఫిల్టర్ మీడియా మార్చడం వలన సోమవారం నుండి దాదాపు ఒక నెల పాటు పట్టణంలోని కొన్ని ప్రాంతాలలో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మున్సిపల్ కమీషనర్ జాదవ్ కృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వారంలో ఒకరోజు ఒక జోన్ పరిధిలో నీటి అంతరాయం కలుగుతుందన్నారు. పట్టణ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# ఘనంగా బాలల దినోత్సవం




స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర): దేశ ప్రథమ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్, చిల్పూర్ మండలాల్లోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో బాలల దినోత్సవం శుక్రవారం శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. బాలల దినోత్సవం పురస్కరించుకొని పలు పాఠశాలలలో సృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు, స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. స్టేషన్ ఘన్ పూర్ మండలం తాటికొండ మేదాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి అభినందనలు అందుకున్నారు. కీర్తన, రిత్విక్, శరణ్య, రోహిత్, ప్రవళిక, నిశాంత్ ఉపాధ్యాయులకు విధులు నిర్వహించిన ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మల్లేశం ఉపాధ్యాయులు దివ్య, నాజియా వాజీద పాల్గొన్నారు.

## తుంగతుర్తి మండలంలో రోడ్డు భద్రతపై అవగాహన

### కూలీలు, డ్రైవర్లు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని ఎస్ఐ సూచన



తుంగతుర్తి, ( విజన్ ఆంధ్ర ) : రాష్ట్రంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల్ని అడ్డుకోవాలనే లక్ష్యంతో జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ ఆదేశాల మేరకు తుంగతుర్తి పోలీసు శాఖ రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు చేపట్టింది. ఈ నేపథ్యంలో మండల కేంద్రంలోని ఆటో స్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లు, ప్రయాణికులకు ఎస్ఐ క్రాంతి కుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ క్రాంతి కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలవల్ల ఒక్క ప్రాణం కూడా బలిగాకుండా ప్రజలు, డ్రైవర్లు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కుటుంబ పెద్ద ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతే ఆ కుటుంబం రోడ్డున పడే పరిస్థితి వస్తుందని గుర్తుచేశారు.

డ్రైవర్లకు సూచనలు:

పరిమితికి మించి ప్రయాణికులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఎక్కించవద్దని హెచ్చరించారు. భద్రతా నియమాలను పాటిస్తూ వేగం నియంత్రణలో వాహనాలు నడపాలని సూచించారు.

## టపాసులు పేల్చి మిఠాయిలు పంచుకున్న కాంగ్రెస్ శ్రేణులు

స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర): హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నవీన్ యాదవ్ 24 వేల 729 ఓట్ల మెజారిటీతో గెలుపొందడంతో జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శుక్రవారం టపాసులు పేల్చి, మిఠాయిలు పంచుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి తో పాటు అధినేతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శిరీష్ రెడ్డి, సురేష్, రవి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావణ్య, వైస్ చైర్మన్ ఐలయ్య, లింగాజీ, బుర్ర శంకర్, మంచాల ఎల్లయ్య, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ కొలిపాక నతీష్ నియోజకవర్గ నాయకులు మిఠాయిలు పంచుకున్నారు.



# డబుల్ బెడ్ రూమ్ సముదాయాల్లో మౌలిక

- ఆధ్యాత్మిక వాతావరణ అభివృద్ధి దిశగా అడుగులు
- సముదాయాల్లో మసీదు స్థలం, వీధి దీపాలు, స్మశానవాటిక ఏర్పాటుపై సానుకూల స్పందన
- ప్రజల అవసరాలు, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్
- డబుల్ బెడ్ రూమ్ వాసులతో సమావేశంలో వెంటనే స్పందించిన ప్రజాప్రతినిధి



పేట్ బషీరాబాద్, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర) : డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల్లో నివసిస్తున్న కుటుంబాలకు మౌలిక వసతులతో పాటు ఆధ్యాత్మిక, ఆహ్లాదకర వాతావరణాన్ని అందించడానికి మేము కట్టుబడి తో ఉన్నామని బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్ స్పష్టం చేశారు. సముదాయాల అభివృద్ధి, ప్రజల అవసరాలపై దృష్టి నిలిపేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల లబ్ధిదారులు శుక్రవారం పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిసి పలు సమస్యలను వివరించారు. సముదాయాల్లో ఉన్న ఖాళీ స్థలాల్లో మసీదు నిర్మాణానికి స్థలం కేటాయించాలి, వీధి దీపాలు ఏర్పాటు చేయాలి, అలాగే స్మశానవాటిక కోసం ప్రత్యేక స్థలం కేటాయించాలంటూ లబ్ధిదారులు వినతి పత్రాలను సమర్పించారు. ప్రజల అభ్యర్థనలు విన్న వెంటనే ఎమ్మెల్యే వివేకానంద్ సానుకూలంగా స్పందిస్తూ, అవసరమైన చర్యలు త్వరితగతిన తీసుకుంటామని వెల్లడించారు. ఈ సందర్భంగా వివేకానంద మాట్లాడుతూ చెప్పారు"డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలు కేవలం నివాస ప్రాంతాలు కాదు, సమగ్ర అభివృద్ధి కేంద్రాలుగా తీర్చిదిద్దడం మా లక్ష్యం అన్నారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సు సౌకర్యం సహా అనేక మౌలిక వసతులు ఏర్పాటు చేశాం అని చెప్పారు. రాబోయే రోజుల్లో ఆధ్యాత్మిక, సామాజిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని సదుపాయాలను అందిస్తాం. ప్రజలకు లభించిన ఇళ్లు మరింత సౌకర్యాలతో ఉన్న జీవన వాతావరణాన్ని కల్పించే దిశగా కృషి కొనసాగుతుంది," అని అన్నారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు క్రిష్ణ, ధారా మహేష్, డబుల్ బెడ్ రూమ్ వాసులు గోపి, దుర్గేష్, స్వర్ణ, రాజు, కృష్ణ, అబ్దుల్ హాఫీజ్, అబ్దుల్ ఖాదర్, మహమ్మద్ జిలాని, షేక్ అక్రమ్, షేక్ పెరోజ్, మహమ్మద్ సలాం తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డ గంజాయి



**-నలుగురిపై కేసు నమోదు**

**- నిందితులు అంతా హుజురాబాద్ ప్రాంతానికి చెందినవారు**

విజన్ ఆంధ్ర నవంబర్ 14 భీమదేవరపల్లి : మండలంలోని వంగర గ్రామ శివారులో ఎస్సై దివ్య, సిబ్బందితో కలిసి శుక్రవారం వాహనాలను తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా వారిని చూస్తూ పారిపోతున్న నలుగురు యువకులను వెంటాడి అదుపులోకి తీసుకున్నట్లు ఎల్కతుర్తి సిఐ పులి రమేష్ తెలిపారు. వారిని తనిఖీ చేయగా 750 గ్రాముల ఎండు గంజాయి దొరికినట్లు తెలిపారు. వెంటనే అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించి విచారించారు. విచారణలో నిందితులు భద్రాచలం నుంచి గంజాయి కొనుగోలు చేసి వినియోగించేందుకు తెచ్చుకున్నట్లు ఒప్పుకున్నారని సీఐ పేర్కొన్నారు. అరెస్టైన వారు హుజురాబాద్ ప్రాంతానికి చెందిన ఇల్లందుల నిఖిల్, కలిపాక శ్రీనివాస్, పచ్చిమట్ల సాయినాథ్, బండ అజయ్ గా గుర్తించారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు, సీఐ పులి రమేష్ తెలిపారు. గంజాయి సేవించినా, రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సీఐ సూచించారు.

# హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అందించాలి

## : సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్




నల్లగొండ ఆర్ సి , నవంబర్ 14 (విజన్ ఆంధ్ర) : కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా హమాలీ కార్మికుల సంక్షేమానికి వెంటనే బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, పట్టణ కన్వీనర్ అవుట రవీందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఎలక్ట్రిసిటీ స్టోర్ హమాలి యూనియన్ జనరల్ బాడీ సమావేశం నల్లగొండ లోని దొడ్డి కొమరయ్య భవన్లో, ఎస్ ఎల్ బి సి ధాన్యం కొనుగోలు కేంద్రంలో మార్కెట్ అమాలి యూనియన్ జనరల్ బాడీ సమావేశాలు జరిగినవి. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ అన్ని రకాల సరుకుల ఎగుమతి దిగుమతిలో కీలక పాత్ర పోషించే హమాలీ కార్మికుల శ్రమను పాలకులే దోచుకుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థల లో పనిచేస్తున్న హమాలీలను ప్రభుత్వ నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని అసంఘటిత రంగంలో పనిచేసే అమాలీలకు ప్రభుత్వం వెంటనే వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా కల్పిస్తూ 50 సంవత్సరాల నుండి అమాలీలకు నెలకు 9000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని డిమాండ్ చేశారు. కేంద్రం ఈ శ్రమ్ కార్డులు ఇచ్చి విధి విధానాలపై అవగాహన కల్పించచక పోవడం వలన ప్రయోజనం లేకుండా పోతుందని విమర్శించారు. హమాలీ కార్మికుల సమస్యల సాధనకై కార్మికులు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. ఈనెల 29 30 తేదీల్లో సిఐటియు నల్గొండ జిల్లా 13వ మహాసభలు జిల్లా కేంద్రంలో జరుగుతున్న సందర్భంగా 29న పట్టణంలో నిర్వహించి కార్మిక ప్రదర్శనలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈసమావేశాలలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, ఎలక్ట్రిసిటీ స్టోర్ అమాలి యూనియన్ అధ్యక్షులు కత్తుల యాదయ్య, మార్కెట్ అమలు యూనియన్ అధ్యక్షులు రుద్రాక్ష శ్రీకాంత్ యాదగిరి రెడ్డి రామచంద్రం మాధవ్ పరమేష్ శంకర్ కృష్ణయ్య చంద్రశేఖర్ నాగమ్మ లక్ష్మి రాజు తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నప్రసాద వితరణ



నేరేడుచర్ల, నవంబర్ 14 విజన్ ఆంధ్ర హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నదాన ప్రసాద వితరణ కార్తీకమాసం సందర్భంగా శుక్రవారం రోజు అన్న ప్రసాద దాత కొనతం చిన్న వెంకటరెడ్డి మంజుల కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొణతం కృష్ణారెడ్డి, గురు స్వామి చిన్నపల్లి శ్రీనివాస్, బుజునూరు సైదిరెడ్డి, దొంతి రెడ్డి వెంకటరమణారెడ్డి, అయ్యప్ప స్వాములు మన్నెం దుర్గారావు,యారవ సురేష్, గుంజ సురేష్, బెల్లంకొండ శ్యాంసుందర్ రెడ్డి తిరుపతిరావు,మచ్చ శ్రీనివాస్,కిషోర్, సుఖేందర్,. సాయి,రవి, రాకేష్, గోపి, సంతో రెడ్డి, కమిటీ సభ్యులు ఉప్పల లక్ష్మారెడ్డి, ఒంటెద్దు ప్రభాకర్ రెడ్డి, దేవులపల్లి శంకరాచారి, అయ్యప్ప స్వాములు భక్తులు తాళ్ల సురేష్ రెడ్డి, కొణతం రాంరెడ్డి, అరె కృష్ణ రెడ్డి, రామ్ రెడ్డి పురుషోత్తం రెడ్డి, రాంబాబు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# జయంతి వేడుకల్లో విద్యాసాగర్ రావుకు ఘన నివాళి



తుంగతుర్తి నవంబర్ 14( విజన్ ఆంధ్ర) : తెలంగాణ సాగునీటి రంగానికి శిల్పి, రాష్ట్ర ఉద్యమ నాయకుడు, రిటైర్డ్ ప్రధాన ఇంజనీర్ అమరజీవి రామరాజు విద్యాసాగర్ రావు జయంతి సందర్భంగా బండారామారం గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తాటికొండ సీతయ్య బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన వారు తెలంగాణ ప్రాంతంలో క్రిష్ణా, గోదావరి నదుల జలాలను వినియోగించి బీడు భూములను సాగులోకి తీసుకురావాలనే ఆలోచనను కార్యరూపంలోకి తీసుకొచ్చిన మహనీయుడు విద్యాసాగర్ రావు అని గుర్తుచేసి కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రముఖ పాత్ర పోషించిన నాయకుల్లో ఒకరైన విద్యాసాగర్ రావు తుంగతుర్తి నియోజకవర్గం, జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందినవారై ఉండడం ప్రజలకు గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పులుసు ఉప్పలయ్య, కొల్లూరి మహేందర్, చల్ల సైదులు, అకారపు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు నిత్యాన్నదాన బిక్ష ప్రారంభం..



బోధన్,నవంబర్14 (విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ లో గల ఏకచక్ర అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప స్వాములకు నిత్యాన్నదాన బిక్ష కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు అయ్యప్ప ఆలయ ట్రస్ట్ అధ్యక్షులు పల్లంపాటి శివన్నారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం నుండి అయ్యప్ప స్వాములకు ఏర్పాటు చేసిన భిక్ష కార్యక్రమాన్ని ఏసీపీ శ్రీనివాస్ చేతుల మీదుగా పూజ కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. అనంతరం అయ్యప్ప ఆలయ ట్రస్ట్ అధ్యక్షులు పల్లంపాటి శివ నారాయణ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమానికి ఒక కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శ్రీనివాస్ గౌడ్, వెంకటేశ్వరరావు, ప్రసాద్, శ్రీనివాసరావు, రమేష్, బ్రహ్మయ్య గౌడ్ ల పర్యవేక్షణలో భిక్ష కార్యక్రమం కొనసాగుతుందన్నారు. భిక్ష జనవరి 5 వరకు నిత్యం ఉంటుందని దాతలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విఠల్, విద్యుత్ శాఖ ఏఈ నాయిని కృష్ణ, స్వాములు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలు....




రుద్రంగి, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర) : మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో నవంబర్ 14 జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవ వేడుకల్లో భాగంగా పాఠశాలలో స్వయం పరిపాలన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థి విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరినాత్ రాజు మాట్లాడుతూ ఒక రోజు విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించడం వలన వచ్చే రోజుల్లో ఉపాధ్యాయులు ఎదుర్కొనే కష్ట నష్టాలను ,బరువు బాధ్యతలు విద్యార్థులు తెలుసుకునే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్ మాట్లాడుతూ అన్ని వృత్తుల్లో కెల్ల ఉపాధ్యాయ వృత్తి అనేది చాల గొప్పదని, ఆ విధులను ఈ రోజు విద్యార్థిని విద్యార్థులు నిర్వహించటం చాలా అభినందనియమన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు తిపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఏర్రం గంగనర్సయ్య, పడాల సురేష్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి , షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే



ఉప్పల్, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర):కాప్రా మండల కార్యాలయంలో కాప్రా మండలానికి చెందిన 95 మందికి కల్యాణ లక్ష్మి మరియు షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్కుల పంపిణీ కార్యాలయం పారదర్శకంగా జరగాలి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా లక్ష నూట పదహారు రూపాయల తో తులం బంగారం ఇవ్వాలి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాజేష్, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ మీట్ లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే

ఉప్పల్, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర): విద్యార్థులు క్రీడల్లో రాణించి సమాజానికి తల్లిదండ్రుల కు మంచి పేరు తీసుకురావాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. కాప్రా గౌతం మోడల్ లో జరిగిన స్పోర్ట్స్ మీట్ లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎంబీబీఎస్ చదివే విద్యార్థులకు తానే స్వయంగా ఫీజు చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు, నవీన్ గౌడ్, మహేష్ గౌడ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## భవిష్యత్తు చెడగొట్టే ర్యాగింగ్, డ్రగ్స్‌కు విద్యార్థులు దూరంగా ఉండాలి

**-=సింగరేణి మెడికల్ కాలేజీలో యాంటీ ర్యాగింగ్ అవగాహన కార్యక్రమం**

**-సీనియర్-జూనియర్ సంబంధాలు పరస్పర గౌరవంతో ఉండాలి.**

**- పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**

గోదావరిఖని నవంబర్-14(విజన్ ఆంధ్ర) : విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే ర్యాగింగ్, డ్రగ్స్ వంటి ప్రమాదకర అలవాట్లకు పూర్తిగా దూరంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. సింగరేణి మెడికల్ కళాశాలలో శుక్రవారం గోదావరిఖని 1టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, పెద్దపల్లి జోన్ షీ టీమ్ ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ... సీనియర్%-%జూనియర్ విద్యార్థుల మధ్య సాన్నిహిత్యం, పరస్పర గౌరవం ఉండాలన్నారు. ర్యాగింగ్‌కు సంబంధించిన చట్టపరమైన శిక్షలు, బాధితుల కోసం అందుబాటులో ఉన్న పోలీసు సేవల గురించి విద్యార్థులకి తెలియజేశారు. సీనియర్లు జూనియర్లకు మార్గనిర్దేశనం చేయాలని, ఎలాంటి వేధింపులు సహించబోమని హెచ్చరించారు. ర్యాగింగ్ నేరమని, కేసులు, జైలుశిక్ష, కళాశాల సస్పెన్షన్ వంటి కఠిన చర్యలు తప్పవని సీపీ పేర్కొన్నారు. డ్రగ్స్ దుర్వినియోగం, గంజాయి వాడకం, విక్రయం వంటి కార్యకలాపాల్లో పాల్గొనడం పట్ల కఠిన చర్యలు ఉంటాయని విద్యార్థులను హెచ్చరించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, అకౌంట్ హ్యాకింగ్, ఆన్‌లైన్ మోసాలు వంటి ఘటనల విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఫిర్యాదులకు 1930 సైబర్ హెల్ప్‌లైన్‌ను



ఉపయోగించవచ్చని సూచించారు. క్యాంపస్ మొత్తాన్ని సీసీ కెమెరాలతో నిఘా చేస్తూ, ప్రత్యేక ప్యాట్రోలింగ్ కొనసాగిస్తున్నామని, విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ర్యాగింగ్ నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి నాగేంద్ర గౌడ్ , మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్ , గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, సునీత, ఎన్. జి ఓ, ఎస్సై అనూష, పెద్దపల్లి జోన్ షీ టీమ్ ఇన్చార్జ్ ఎస్ ఐ లావణ్య, షీ టీమ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, మెడికల్ కళాశాల ప్రొఫెసర్స్, విద్యార్థులు 500 మంది పాల్గొన్నారు.

## మహిళా సంఘాల బలోపేతానికి అధికారులు కృషి చేయాలి

**-విద్యా నాణ్యత పెంపు పట్ల కలెక్టర్ కోయ శ్రీ హర్ష దృష్టి**



గోదావరిఖని నవంబర్-14(విజన్ ఆంధ్ర) మహిళా సంఘాల బలోపేతం, విద్యా నాణ్యత మెరుగుదలకు అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగిన సెర్ప్ సమీక్ష సమావేశంలో మహిళా సంఘాల ఆదాయ మార్గాలు పెంపు, బ్యాంకు లింకేజీ రుణాల లక్ష్యాలు పూర్తి చేయడం, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలన్నారు. రుణాల రికవరీ 100 శాతం సాధించి ఎన్‌పిఎలు లేకుండా చూడాలని సూచించారు. స్త్రీనిధి రుణాల పంపిణీలో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిన అధికారులను అభినందించారు.

తరువాత కొత్తపల్లి జడ్‌పి హై స్కూల్‌లో జరిగిన పేరెంట్-టీచర్స్ మీటింగ్‌లో పాల్గొన్న కలెక్టర్, పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు%-%ఉపాధ్యాయులు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. రెగ్యులర్ హాజరు, నాణ్యమైన బోధన, కమ్యూనికేషన్ స్కిల్స్, కెరీర్ గైడెన్స్‌పై దృష్టి పెట్టాలని సూచించారు. అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి పిల్లల భోజనం, పరిశుభ్రత, సమగ్ర విద్యపై సూచనలు చేశారు.

## హుస్నాబాద్ హోటళ్ళలో ఎక్కడ చూసిన గృహావసరాల సిలండర్లు

**హోటళ్లకు డైరెక్టుగా గ్యాస్ ఏజెన్సీలే ద్వారానే సరఫరా**

**అధికారులకు తెలిసిన పట్టించుకోని వైనం**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 13 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో గృహ అవసరాలకు వినియోగించాల్సిన గ్యాస్ సిలిండర్లు గ్యాస్ ఏజెన్సీలు అక్రమముగా అడ్డు అదుపు లేకుండా వాణిజ్యపరమైన హోటళ్లకు ఇతర దుకాణాలకు యాదేచ్ఛగా సరఫరా చేస్తున్నారు.మరియు అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడముతో పట్టణంలోని వివిధ హోటళ్ళల్లో గృహవసరాల సిలండర్లు బహిరంగంగానే వినియోగిస్తున్నారు.ఈ సందర్బంగా వాస్తవానికి హోటళ్ళల్లో మరియు వాణిజ్యపరమైన గ్యాస్ అవసరమైన చోట వాణిజ్యపరమైన కమర్షియల్ సిలిండర్లు మాత్రమే వాడాలి. కానీ కొన్ని రోజులుగా పట్టణంలో కమర్షియల్ సిలిండర్లు ఎవ్వరు కూడా వాడటం లేదు.చాయ్ హోటల్ లో భోజనం హోటల్ లో దాబాలలో ఎక్కడ చూసినా వాణిజ్యం పరమైన సిలిండర్లు వాడటలేదు.గృహవసరాలకు సంబంధించిన సిలిండర్లు మాత్రమే వాడుతున్నారు.ఈ ప్రాంతంలో కమర్షియల్ సిలిండర్లు సబ్సిడీ లేకుండా ఎక్కువ ధర ఉండడంతో గృవసరాల సిలిండర్లు మాత్రమే వాడుతున్నారు. హుస్నాబాద్ ప్రాంతానికి చెందిన గ్యాస్ ఏజెన్సీలకు సంబంధించిన ట్రాలీలలో వారి పరిధిలో కాకుండా ఇతర మండలాలలో కూడా హోటళ్లల్లో గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తున్నారు.ఏజెన్సీ ద్వారానే డైరెక్ట్ గా గ్యాస్ సిలండర్లు హోటళ్లకు వంపిణీ చేస్తున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.దింతో గృహావసరాల సిలండర్లు పక్కదారి పడుతున్నాయి. దీనిపై రెవెన్యూ సివిల్ సప్లై అధికారులకు తెలిసిన ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకం అమలు



చేస్తున్నందున దీన్ని ఆసరాగా చేసుకొని గ్యాస్ ఏజెన్సీలు పలువురు కస్టమర్ల పేరుతో ఆన్ లైన్ లో బుక్ చేయించి హోటళ్ళల్లో గృహవసరాలకు వాడాల్సిన సిలిండర్లు పంపిణీ చేస్తున్నారని ఆరోపణలు బలంగా ఉన్నాయి. దీంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా పేదలకు దక్కాల్సిన గ్యాస్ సిలిండర్లు పేదలకు దక్కకుండా పోతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పట్టణంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని గృవాసరాల సిలిండర్లు వాడుతున్న హోటళ్ళపై సరఫరా చేస్తున్న గ్యాస్ ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# డయాబెటీస్ అవగాహన ర్యాలీ...



బోధన్, నవంబర్14 (విజన్ ఆంధ్ర) : అంతర్జాతీయ డయాబెటిస్ దినోత్సవం పురస్కరించుకొని బోధన్ రీజియన్ లోని అర్బన్ రూరల్ లయన్స్ క్లబ్ ల ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి శక్కర్ నగర్ వరకు చేపట్టి తిరిగి విద్యా వికాస్ కాలేజీ వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం డాక్టర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో డయాబెటిస్ అవగాహన సదస్సును ఏర్పాటు చేసి డయాబెటిక్ డిటెక్షన్ క్యాంపును నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని మల్టిపుల్ కౌన్సిల్ జీఎంటి లయన్ బసవేశ్వర రావు చేతుల మీదుగా జండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ వెంకటేశ్వరరావు, జోన్ చైర్మన్ రామకృష్ణ, బాలగంగాధర్ రావు, సభ్యులు పాపారావు, రాజేశ్వర్, రంగారావు, ఆదినారాయణ రెడ్డి, శ్రీనివాసరాజు, శ్యామ్ సుందర్, సుబ్బారావు, గంగారెడ్డి, గాంధీ, గోపి, వెంకటేశ్వర్‌రావు, చక్రవర్తి, డిస్ట్రిక్ట్ జీఈటి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి

**-గంభీరావుపేట ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన**

**-సరైన తేమ శాతం వచ్చిన ధాన్యం కొనుగోలు చేయాలి**

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

గంభీరావుపేట నవంబర్ 14 ( విజన్ ఆంధ్ర)గంభీరావుపేటలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం పరిశీలించారు. ధాన్యం నిల్వలు పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఇప్పటిదాకా ఎన్ని క్వింటాళ్ల ధాన్యం రైస్ మిల్లులకు తరలించారో అధికారులతో ఆరా తీశారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా టెంట్, నీటి, విద్యుత్ సరఫరా వసతి కల్పించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడా చెత్తాచెదారం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్, జిల్లా మహిళాసమైక్య అధ్యక్షురాలు భాగ్యారెడ్డి, మమత తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనుల పరిశీలన

ఉప్పల్, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర): ఓల్డ్ మల్లాపూర్, ఎస్వీ నగర్, పిట్టల బస్తి ఏరియాలో 73 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను శుక్రవారం మల్లాపూర్ .

ఏ ఈ. స్రవంతి తో కలిసి మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... అవసరమైన కాలనీలలో బస్తీలలో సిసి రోడ్లు వేయిస్తున్నామని అన్నారు. సిసి రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాసు గౌడ్, కుమార్ యాదవ్, నాగరాజు గౌడ్, రఘు, రాపోలు శ్రీనివాస్, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.



# మధుమేహవ్యాధిగ్రస్తులు ఆహార నియమాలు జీవనశైలి మార్చుకుంటేప్రశాంతంగాజీవించవచ్చు



**మధుమేహదినోత్సవంసందర్భంగా రోగులకుఅవగాహనసదస్సు**

**నేలకొండపల్లిమండలవైద్యాధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్**

నేలకొండపల్లి నవంబర్ 14 విజన్ ఆంధ్ర ప్రతినిధి : నవంబర్14ప్రపంచ మధుమేహ వ్యాధి దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం నేలకొండపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం.నేలకొండపల్లి ఆధ్వర్యంలో రోగులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ రచ్చ శ్రవణ్ కుమార్ మధుమేక వ్యాధి పట్ల రోగులకు అవగాహన కల్పిస్తూనేడు మారుతున్న జీవనశైలి ఆహారపు అలవాట్ల వల్ల మధుమేహం అనేది ఎక్కువగా ప్రబలి ఆందోళనకరంగామారిందన్నారు. తద్వారా అనేకమంది చిన్న వయసులోనే ఈ వ్యాధి బారిన పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యాధి బారిన పడినవారు ఆందోళన చెందకుండతగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా సుదీర్ఘకాలం జీవించవచ్చునని. షుగర్ వ్యాధి వారు ఆహార నియమాలలో భాగంగా కేవలం అరటి. సపోటా. సీతాఫలం. మామిడి. వంటి పండ్లను తినకుండా మిగిలిన అన్ని రకాల పండ్లను మితముగాతీసుకొనవచ్చునని శ్రావణ్ కుమార్ చెప్పారు. షుగర్ వ్యాధి ఉన్నవారు అన్ని రకాల ఆకుపచ్చని మరియు కాయగూరలు ఎక్కువగా తీసుకొనవలెనని హాయ్ అని చెప్పారు, శీతల పానీయాలు పండ్ల రసాలు కాఫీ టీలు వంటి వాటిని మితముగా తీసుకొనవలెని. ఉప్పు కారం మసాలాలు తక్కువ స్థాయిలో తీసుకొనడం ద్వారా ఆరోగ్యవంతంగా ఉండవచ్చునని ఆయనచెప్పారు. అదేవిధంగా ప్రతిరోజు నిర్దిష్ట సమయము పాటు శారీరక శ్రమ అవసరమైన యోగ లేదా నడక వంటి వాటి ద్వారా కూడా ఉపశమనం పొందవచ్చునని షుగర్ వ్యాధి పట్ల అలక్ష్యం చేస్తే అది మూత్రపిండాలు గుండె కాలేయము కండ్లు వంటి అవయవాలకు నష్టం కలిగిస్తుందని. షుగర్ వ్యాధి పట్ల అవగాహన మరియు జాగ్రత్తగా మెలిగిన యెడల జీవన ప్రమాణాన్ని పాటిస్తేఎక్కువ కాలం సంతోషంగా జీవించవచ్చునని చెప్పారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా షుగర్. బిపి వంటి వ్యాధిగ్రస్తులను అధిక సంఖ్యలో గుర్తించినందుకుగాను డాక్టర్ శ్రవణ్ కుమార్ ని సిహెచ్చి వైద్యాధికారిణి డాక్టర్ మంగళ.వైద్యులు డాక్టర్ శిరీష డాక్టర్ సునయన. ల్యాబ్ టెక్నీషియన్ ఈగ అనిల్. సిబ్బంది శాలువా కప్పిఘనంగా సన్మానించారు.

# అసమానతలు లేని సమాజానికై విద్యార్థులు పోరాడాలి... న్యాయవాది శ్రీనివాస్..




బోధన్ నవంబర్ 14 (విజన్ ఆంధ్ర) : అసమానతలు లేని సమాజానికై పోరాడాలని న్యాయవాది శ్రీనివాస్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం బోధన్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ మహాసభను ప్రభుత్వ మధుమలాంచ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పి.డి.ఎస్.యు. రాష్ట్ర మాజీ కార్యదర్శి,న్యాయవాది జి. శ్రీనివాస్ విచ్చేసి మాట్లాడారు. సమాజంలో అసమానతలు పెరిగిపోయాయని ధనికుడు మరింత ధనికుడుగా, పేదవాడు మరింత పేదవాడుగా అవుతున్నాడన్నారు. డబ్బున్న వారికి ఒక రకమైన విద్య లేని వారికి మరొక రకమైన విద్య అందుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు కుట్రపూరితంగానే ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు,కార్పొరేటు విద్యకు ప్రోత్సహిస్తున్నారని దేశంలో విద్యా పేరిట కోట్ల రూపాయలు వ్యాపారం జరుగుతుందని ఆవేదన వ్యక్తపరిచారు. 1 నుండి 14 సంవత్సరాలలోపు ఉన్న విద్యార్థులకు ఉచిత నిర్బంధ విద్య అందించాలని రాజ్యాంగం చెప్పుతున్న పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. విద్యా కాషాయీకరణ వలన అశాస్త్రీయ భావజాలం, మూఢనమ్మకాలు పెరిగిపోతున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వ విద్య పరిరక్షించినప్పుడు అందరికీ సమానమైన, నాణ్యమైన విద్య అందుతుందన్నారు. అందుకు జార్జి రెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, రంగవల్లి ఇచ్చిన స్ఫూర్తితో విద్యార్థులు ముందుండి పి డి ఎస్ యు జెండాతో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గౌతమ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కార్తీక్, జిల్లా నాయకులుసాయినాథ్,ఆకాష్, బలరాం, బాలకృష్ణ, సామేల్, సచిన్, గంగాధర్, విక్టోరిపాల్, నందిని, నిత్యశ్రీ పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం

**సందర్భంగా కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో సంబరాలు**



కుత్బుల్లాపూర్,నవంబర్ 14:(విజన్ ఆంధ్ర): జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి. నవీన్ యాదవ్ ఘనవిజయం సాధించడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందం వెల్లివిరిసింది. ఈ విజయాన్ని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని షాపూర్ నగర్ చౌరస్తాలో కెకెఎం ట్రస్ట్ చైర్మన్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలతో కలిసి పటాకులు పేల్చి భారీగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కూన శ్రీనివాస్ గౌడ్, "జూబ్లీహిల్స్ ప్రజలు ప్రజాపాలనకు, సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ కాంగ్రెస్ అభ్యర్థికి భారీ మెజారిటీతో గెలుపు అందించడం అభినందనీయం అన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పు నిజమైన అభివృద్ధికి నిదర్శనం అని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి మరింత వేగం పుంజుకుంటుంది" అని అన్నారు. ఈ సంబరాల్లో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, మహిళా నేతలు, యువజన నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కర్నే మల్లేష్ను పరామర్శించిన కార్పొరేటర్ పన్నాల

ఉప్పల్, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర): మల్లాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత కర్నే మల్లేష్ ఇటీవల గుండెకు స్టంట్ వేయడంతో విషయం తెలుసుకున్న మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఎస్వీ నగర్ లోని ఇంటికి వెళ్లి పరామర్శించారు. త్వరగా కోలుకుంటావని ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ నేతలు చిగుళ్ల శ్రీనివాస్, కోదండ ధర్మారెడ్డి, జి . కె.రమేష్, తదితరులు ఉన్నారు.



## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఘనవిజయం



### - దౌల్తాబాద్‌లో సంబరాలు

నర్సాపూర్ 14 నవంబర్ (విజన్ఆంధ్రా) రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాదులో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘనవిజయం సాధించిన సందర్భంలో శుక్రవారం నాడు సంగారెడ్డి జిల్లా హత్నూర మండల్ దౌల్తాబాద్ పట్టణంలో దౌల్తాబాద్ వద్ద హత్నూర మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించడం జరిగింది. టపాకులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మైనారిటీస్ రాష్ట్ర కార్యదర్శి కార్యదర్శి ఎం. ఏ. హకీమ్, మండల పార్టీ అధ్యక్షులు కర్ర కృష్ణ మాజీ అధ్యక్షులు కిష్టయ్య దౌల్తాబాద్ మాజీ సర్పంచ్ కొన్నాల వెంకటేష్ మాజీ జడ్పిటిసి ఆంజనేయులు సత్యం యాద గౌడ్ యాద స్వస్ రియాజ్ శ్రీకాంత్ ప్రసాద్, నవీన్ అజీజ్ సాధక్ అలీ సతీష్ శ్యామ్ నవీన్ ఆంజనేయులు ఇబ్రహీం సోహెల్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా నెహ్రూ జయంతి...



బోధన్, నవంబర్ 14(విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద ఉన్న జవహర్ లాల్ నెహ్రూ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు తూము శరత్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పాషా, సీనియర్ నాయకులు దాము, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎల్లం, మాజీ కౌన్సిలర్లు శ్రీకాంత్ గౌడ్, పిట్ల సత్యం, యువజన నాయకులు తలారీ నవీన్, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో గెలుపు కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

యాదాద్రి నవంబర్ 14 వలిగొండ (విజన్ ఆంధ్ర) జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించారు దీంతో యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి ఆధ్వర్యంలో వలిగొండ పట్టణంలోని రాజీవ్ చౌరస్తా వద్ద ర్యాలీ చేపట్టారు ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు ఉప ఎన్నిక విజయం ప్రజా పాలనకు నిదర్శనమన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి నాయకులు ఉలిపే మల్లేశం బత్తిని సహదేవ్ ఈతాప రాములు చెరుకు శివయ్య కొండూరు భాస్కర్ రేఖల ప్రభాకర్ వనగంటి రమేష్ జహంగీర్ కాసుల వెంకన్న కొండూరు సాయి ఉద్దగిరి భాస్కర్ బత్తిని వరుణ్ దేశబోయిన మల్లికార్జున్ పబ్బు ఎల్లయ్య ఎదురుగట్ల బాలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## పైనంపల్లిపిఏసిఎస్ లో ఘనంగా72వసహకార వారోత్సవాలు

### వారోత్సవాలజెండానుఎగరవేసిన పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ నాగు బండి శ్రీనివాసరావు



నేలకొండపల్లి నవంబర్ 14 విజన్ ఆంధ్ర ప్రతినిధి : నేలకొండపల్లి మండల పరిధిలోని పైనంపల్లి గ్రామంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘము పైనంపల్లికార్యాలయ ఆవరణలో శుక్రవారం72వఅఖిల భారతసహకారవారోత్సవాల సందర్భంగాపైనంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు డాక్టర్ నాగు బండి శ్రీనివాసరావు జెండాఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘాల ఏర్పాటు వలన గ్రామీణ ప్రాంత రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని ఆయన చెప్పారు. ఇప్పుడు సహకార సంఘాలను గ్రామ గ్రామానికి విస్తరించడంతో. రైతులకు అవసరమైన రుణాలు. ఎరువులు విత్తనాలు వంటివి కొరత లేకుండా ఎప్పటికప్పుడు రైతులకు అందుతున్నాయని ఆయన చెప్పారు. 72 సంవత్సరాల క్రితం ఏర్పాటుచేసిన సహకార సంఘాల వారోత్సవాలు జరుపుకోవడం చైర్మన్ గా నాకు ఎంతో సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. రైతులు బయట వడ్డీలక తెచ్చుకొని ఇబ్బందులు పడకుండా సహకార సంఘం ద్వారానే రైతులకు అవసరమైన రుణంతో పాటుట్రాక్టర్లు. ద్విచక్ర వాహనాలకు సైతం అవసరమైన రైతులకు అందజేస్తున్నట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో చల్లగుండ వెంకట రాములు. సూరేపల్లి జ్ఞానరత్నం. మారగాని పద్మారావు. యడ్లపల్లి భాస్కరరావు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సీఈవో నాగేశ్వరరావు. రైతులు, పెద్దలు, పాలకవర్గం, తదితరులుపాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కె. పి. వివేకానంద్



నిజాంపేట్ నవంబర్ 14 (విజన్ ఆంధ్ర)బీ నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో భక్తి శ్రద్ధలతో నిర్వహించిన "శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ" కార్యక్రమం ఘనంగా జరిగింది. బ్యాగరీ యాదగిరి ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ వై. రాజన్ నంబూద్రి గురుస్వామి కరకములములచే జరిగిన ఈ ప్రత్యేక పూజా కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె. పి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే వివేకానంద్, అనంతరం మాట్లాడుతూ"హరిహర సుతుడగు అయ్యప్ప స్వామి దయ, కృపా కటాక్షాలతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలు, శాంతి, ఆరోగ్యం, అభివృద్ధి పొందాలి అన్నారు. భక్తి, నమ్మకం మనిషిని మరింత ఉన్నతమైన దారిలో నడిపిస్తాయి" అని అన్నారు. ఈ కార్యక్రమం మొత్తం భక్తిమయ వాతావరణంలో కొనసాగింది. భజనలతో, హరినామ స్మరణతో ప్రాంతం అంతా ఆధ్యాత్మిక ఊపిరితో కళకళలాడింది. స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి దర్శనం పొందారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ బొర్రా దేవి చందు ముదిరాజ్, శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ కొలన్ చంద్రశేఖర్ రెడ్డి, ఆహ్వానితులు కన్నెస్వామి, బ్యాగరి వివేక్, 10వ డివిజన్ అధ్యక్షులు పి. నాగేష్ (సన్నీ), సీనియర్ నాయకులు ప్రేమ్ కుమార్, జగన్, దుర్గయ్య, సాంబశివారెడ్డి, బొబ్బ శ్రీనివాస్, జష్వంత్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను తరచూ నిర్వహించడం ప్రాంతంలో శాంతి, సామరస్య వాతావరణాన్ని పెంపొందిస్తుందని అభిప్రాయపడ్డారు.

## నవీన్ యాదవ్ గెలుపుతో ముల్కనూర్‌లో సంబరాలు

విజన్ ఆంధ్ర నవంబర్ 14 భీమదేవరపల్లి : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించడంతో భీమదేవరపల్లి మండలంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారీగా సంబరాలు జరిగాయి. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్టంపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో పార్టీ నేతలు, కార్యకర్తలు టపాసులు పేల్చి ఆనందం పంచుకున్నారు. నాయకులు మాట్లాడుతూ ఈ విజయం బిఆర్ఎస్‌కు గట్టి హెచ్చరికలా ఉందని, సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంపై ఉన్న నమ్మకమే నవీన్ యాదవ్ భారీ మెజారిటీకి కారణమన్నారు. బిఆర్ఎస్ చేసిన జిమ్మిక్కులు ప్రజలను ఆకట్టుకోలేక పోయాయని వ్యాఖ్యానించారు.

ఈ సందర్భంగా నవీన్ యాదవ్‌కు మండల కాంగ్రెస్ నాయకులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## నాగార్జునసాగర్ రిజర్వాయర్లో ఈ నెల 15, 16, 17 వ తేదీలలో చేప పిల్లలను వదిలే కార్యక్రమం

నల్లగొండ ఆర్ సి నవంబర్ 14 (విజన్ ఆంధ్ర) : నాగార్జునసాగర్ రిజర్వాయర్లో 2025- 26 సంవత్సరానికి సంబంధించి చేప పిల్లలను వదిలే కార్యక్రమాన్ని ఈ నెల 15, 16, 17, తేదీలలో నిర్వహించనున్నట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి ఎం. రాజారాం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 15 న ఉదయం 11 గంటలకు స్థానిక శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని, ఈ కార్యక్రమానికి కమిటీ సభ్యులందరూ హాజరుకావాలని ఆయన కోరారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు సంబరాలు



గంభీరావుపేట నవంబర్ 14 (విజన్ ఆంధ్ర) జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలిచిన శుభ సందర్భంగా గంభీరావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విజయోత్సవంలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల జిల్లా నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి పాల్గొని టపాసులు కాల్చి, స్వీట్లు పంచి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, నవీన్ యాదవ్ గెలుపు ఒక చారిత్రాత్మిక విజయం అని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేసిన పథకాల వల్లనే జూబ్లీహిల్స్ గెలుపొందామని, నాతో కలిసి ఇరవై రోజులకు పైగా ఏకధాటిగా ఇంటింటి ప్రచారం నిర్వహించి గెలుపులో మండల కాంగ్రెస్ నాయకులు ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి అధికార ప్రతినిధి పరిష హనుమాన్లు, అక్కపల్లి బాలయ్య, గుర్రం రాజు గౌడ్, దేశెట్టి రాజశేఖర్, గౌరీ శంకర్, ప్రసాద్ రావు, మేడ భాస్కర్, పిట్ల వెంకటి, రాఘవేందర్ రెడ్డి, జంగం కాశి రాములు, పరుశరాములు, గోపగారి లక్ష్మీనారాయణ గౌడ్, ఎల్ల బాలకృష్ణ, తో పటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బాన్సువాడలో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక విజయోత్సవ సంబరాలు

## రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన కాసుల బాలరాజు. ....

బాన్సువాడ నవంబర్ 14 (విజన్ ఆంధ్ర). బాన్సువాడ లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల విజయోత్స సందర్భంగా శుక్రవారం సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు. బాన్సువాడ నియోజకవర్గ బాన్సువాడ పట్టణ కేంద్రంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల విజయోత్సవ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు. కామారెడ్డి జిల్లా డీ సి సి కైలాస్ శ్రీనివాస్ నేతృత్వం లో నేడు బాన్సువాడ అంబేద్కర్ చౌరస్తా నందు టపాకాయలు కాలుస్తూ అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటకానికి పాలాభిషేకం చేస్తూ పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు మాట్లాడుతూ. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అనుక్షణం ప్రజల కోసమే పని చేస్తున్నారని చెప్పిన మాట ప్రకారం అన్ని హామీలు నెరవేరుస్తూ ముందుకు సాగుతున్న విషయాన్ని గమనించి జూబ్లీహిల్స్



ప్రజలు నవీన్ యాదవ్ ని సుమారు 25 వేల మెజారిటీతో గెలిపించుకున్నారని సుమారు కొన్ని రోజులు అక్కడే ఉంటూ కష్ట పడినటువంటి ప్రతి ఒక్క తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తల కు ప్రత్యేకం గా వారు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ

కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ ఏరువాల కృష్ణారెడ్డి, బాన్సువాడ మున్సిపల్ మాజీ చైర్మన్ జంగం గంగాధర్, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షులు అబ్దుల్ కాలేక్, మాజీ ఎంపీపీ ఎజాజ్, మాజీ జడ్పిటిసి ప్రదీప్ పటేల్, కామారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అసద్ బిన్ మొహసిన్, మాజీ ఏఎంసీ చైర్మన్ నార్ల రవీందర్, మాజీ ఎంపీటీసీ ఉద్దర హనుమాన్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ నాయక్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ మన్సూర్, అధికార ప్రతినిధి గుడాల నగేష్ , మాజీ ఉపసర్పంచ్ అలిముద్దీన్ బాబా, మాజీ కౌన్సిలర్లు హకీమ్, కిరణ్, రఫీ, నర్సగొండ, నార్ల నందకిషోర్, డైరెక్టర్ సాయిలు, బోర్లం సతీష్ గౌడ్, వర్ని కరీం, మండల నాయకులు రాజేశ్వర్, దాసరి శ్రీనివాస్, అజీమ్, శాహెబ్, బుడుమి దర్జీ జీవన్, నబి, వహాబ్, ఇలియాస్, కోయగుట్ట శ్రీనివాస్, రాజేశ్వర్ తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున విజయ ఉత్సవ సంబరాల్లో పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్టలో సేవా హస్తం-ఆపదలో అండగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్



జగద్గిరిగుట్ట, నవంబర్ 14: (విజన్ ఆంధ్ర) : ఆపదలో అండగా నిలిచి ప్రజలకు తోడుగా ఉండే నేతగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మరోసారి సేవా హస్తం చాపారు. 126వ డివిజన్ శ్రీనివాస్ నగర్‌కు చెందిన నాగుల కృష్ణ కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వివేకానంద్, బాధితుడికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ. 1,10,000 ఎల్వోసీని మంజూరు చేయించారు. బుధవారం చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో డివిజన్ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు బాధితుడు నాగుల కృష్ణకు ఎల్వోసీ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ %"%ఆపద సమయంలో ప్రజలకు అండగా నిలిచే నాయకుడు కెపి. వివేకానంద్ మాత్రమేనని, అత్యవసర వైద్య చికిత్స అవసరమయ్యే ప్రతి అర్హుడు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షుడు రుద్ర అశోక్, నాయకులు ఆజమ్, పాపులు గౌడ్, శశిధర్, ఖయ్యూం, బివిఎస్ఆర్ నాని తదితరులు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్టలో గంజాయి నిర్మూలనకు మానవహారం- ప్రజల ఐక్య సంకల్పానికి ప్రతీక



**అఖిలపక్ష పార్టీలు-బస్తీ కమిటీలు-విద్యార్థుల సంఘటిత పోరాటం**

**'ప్రజల సహకారంతో గంజాయి నిర్మూలన సాధ్యం' - గుట్ట సబ్ ఇన్స్పెక్టర్ నవీన్ రెడ్డి**

**జగద్గిరిగుట్ట బస్టాప్ వద్ద గంజాయి వ్యతిరేక మానవహారం విజయవంతం**

జగద్గిరిగుట్ట, నవంబర్ 14: (విజన్ ఆంధ్ర) : మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా సమాజం మొత్తం ఐక్యంగా ముందుకొస్తే ఎలాంటి సమస్యనైనా ఎదుర్కొనగలమనే సందేశంతో జగద్గిరిగుట్ట బస్టాప్ వద్ద శుక్రవారం భారీ మానవహారం ఏర్పాటు చేశారు. అఖిలపక్ష పార్టీలు, బస్తీల కమిటీలు, వివిధ పాఠశాలల విద్యార్థులు కలిసి ఈ కార్యక్రమాన్ని ఘనవిజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జగద్గిరిగుట్ట సబ్ ఇన్స్పెక్టర్ నవీన్ రెడ్డి మాట్లాడుతూ, "జగద్గిరిగుట్టలో గంజాయి పూర్తిగా నిర్మూలించేందుకు పోలీసులు ప్రజలతో కలిసి పనిచేస్తారు అని చెప్పారు. గంజాయి యువత ఆరోగ్యాన్ని నాశనం చేయడమే కాకుండా సమాజంలో అశాంతిని పెంచుతుంది అన్నారు. ఒత్తిడి, పని భారం, కుటుంబ నిర్లక్ష్యం వంటి కారణాల వల్ల విద్యార్థులు, యువత గంజాయి వైపు అడుగులు వేస్తున్నారు అని తెలిపారు. చిన్నప్పటి నుంచే క్రీడల్లో పాల్గొంటే ఒత్తిడిని ఎదుర్కొనే శక్తి పెరుగుతుంది" అని పిలుపునిచ్చారు. అలాగే గంజాయి వ్యతిరేకంగా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, బస్తీ కమిటీలు స్వచ్ఛందంగా ముందుకొస్తున్న తీరును ప్రశంసిస్తూ "ఈ ఐక్యతే జగద్గిరిగుట్టను గంజాయిలేని ప్రాంతంగా మార్చగల శక్తి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, ప్రజానాట్య మండలి అధ్యక్షుడు ప్రవీణ్, కాంగ్రెస్ అధ్యక్షులు గణేష్, సాయి పంతులు, జనసేన నాయకుడు సతీష్, టీఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ సాజిద్, సోషల్ వర్కర్ చికిలే మధుబాబు, హెల్పింగ్ హార్ట్స్ విజయ్, క్యాబ్ యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్ చారి, మహిళా సమైక్య నాయకురాళ్లు హైమావతి, త్రివేణి, సరిత తదితర నాయకులు పాల్గొన్నారు. వీరి వెంట వివిధ బస్తీల కమిటీ సభ్యులు, యువజన నాయకులు, విద్యార్థులు పెద్ద సంఖ్య లో చేరడంతో మానవహారం కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమం ద్వారా "జగద్గిరిగుట్టలో గంజాయి నిర్మూలన కోసం అందరం కలిసి పోరాడాలి" అనే సందేశం విస్తృతంగా ప్రజల్లోకి చేరింది.

# భేటీ పడావోభేటీ బచావో



నేలకొండపల్లి నవంబర్14విజన్ ఆంధ్ర ప్రతినిధి : భేటీ పడావోభేటీ బచావో గురించి రాయాలా ఆడపిల్లని చదవనిద్దాం ఆడపిల్లని ఎదగనిద్దాం అని ఊక తప్పుడు ఉపన్యాసాలుదంచే దేశ పాలకుల గురించి రాయాలా ఏమిరాయాలి ఈ దేశంలో తిండి లేక సంవత్సరానికి లక్షలాది మంది బాలలుచనిపోతుంటే చోద్యం చూస్తున్న పాలకుల గురించి రాయాలా అమాయక చూపుల్లో ఆకలి కోసం అగసాట్లు పడుతున్న అర్ధనాథాల మధ్య అక్షరాన్ని మొదలు పెట్టాలాబుక్కెడు బువ్వ కోసం అంగట్లో సరుకుగా మారిన భావిభారతల తలరాతల గురించి రాయాలమదమెక్కిన మనిషి కామ క్రోధమునకు బలి అయిన చిన్నారి బతుకుల అస్తిత్వం గురించి అక్షరాన్ని మొదలు పెట్టాలా ఏమని రాయాలి.పూరి గుడిసెల్లో ఉన్న పేదల బతుకులు తిండికి ,విద్య, వైద్యానికి, దూరమై చెత్త బుట్టల్లో మురికి కాలువలలో డంప్ యార్డులలో బతుకు పై పోరాటం చేస్తున్న బాలల చిత్రాలపై అక్షరాన్ని మొదలు పెట్టాలా.ఏమని రాయాలి.బాలల దినోత్సవ సందర్భంగా రాజకీయ నాయకులు వేసుకున్న వేషాలను చూసి పేద పిల్లలు బతుకు చిత్రాలు నటనకే పరిమితం అవుతున్నాయి.అని రాయాలాభారతదేశ ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దే ప్రయత్నంలో పేద ప్రజల బిడ్డలందరికీ విద్యను ఉచితంగా ఇవ్వలి

## కాంగ్రెస్ గెలుపు...పార్టీ శ్రేణుల సంబరాలు

వాజేడు,నవంబర్14(విజన్ ఆంధ్ర):జూబ్లీహిల్స్ ఉపఎన్నిక విజయంపై వాజేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సంబరాలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో 24,711 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించడంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు టపాసులు పేల్చి, స్వీట్లు ఒకరికొకరు తినిపించుకొని, శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విక్రాంత్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు, పథకాలకు ఆకర్షితులై జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించారన్నారు. ఇదే విధంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కష్టపడి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఘనవిజయం సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దత్తులూరి విశ్వనాథ ప్రసాదరాజు, వత్సవాయి జగన్నాథ రాజు,తల్లడి ఆదినారాయణ,దాట్ల సీతారామరాజు,కాకర్లపూడి కళ్యాణ్,ఖాజావలి,ఎల్లయ్య, గుద్దేటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



# బోధన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరికీ జైలు శిక్ష...

బోధన్, నవంబర్14 (విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు వ్యక్తులకు జైలు శిక్ష ఖరారు అయినట్లు పట్టణ ఎస్.హెచ్.ఓ. వెంకటనారాయణ పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గురువారం కొత్త బస్టాండ్ వద్ద వాహనాలు తనిఖీలు చేపడుతున్న సందర్భంలో బోధన్ పట్టణానికి చెందిన లక్ష్మీనారాయణ, బోర్గాం గ్రామానికి చెందిన పోశెట్టి లు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డారని తెలిపారు. వారిని శుక్రవారం స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శేష తల్ప సాయి ముందు హాజరు పరచగా పోశెట్టికి మూడు రోజుల జైలు శిక్ష, లక్ష్మీనారాయణ కు 7 రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు చెప్పారు.

# వేములవాడలో మేకపోతుల నరేందర్ గౌడ్ జన్మదిన వేడుకలు



వేములవాడ ఆర్ సి నవంబర్ 14 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ పుట్టినరోజు వేడుకను రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. నరేందర్ కు రాజరాజేశ్వరుని కృపతో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని బీసీ సమాజానికి ఎనలేని సేవలు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మరొకసారి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసిసంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్, నియోజకవర్గ యువత అధ్యక్షుడు మొగిలి కర్ణాకర్, యూత్ అధ్యక్షుడు గుండారు గౌస్కర్, అర్బన్ మండల అధ్యక్షుడు పార్వతి మహేష్, బోయిన్పల్లి మండల అధ్యక్షుడు దయ్యాల రాజశేఖర్, రాష్ట్ర నాయకులు వాసం మల్లేశం , మొగిలిపాలెం రవి, నక్క కొమురయ్య తదితరులు బీసీ నాయకులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ గెలుపుతో కాంగ్రెస్ సంబరాలు

## కాంగ్రెస్ గెలుపు ప్రజల విజయమన్న జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 14 : జూబ్లీహిల్స్ బై ఎలక్షన్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందడముతో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు అంబరాన్నంటాయి.టపాసులు పేల్చి స్వీట్లు పంచారు. ఆనందోత్సాహాల మధ్య జూబ్లీహిల్స్ జయకేతన వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కెడం లింగమూర్తి మాట్లాడుతూ ఇది కార్యకర్తల విజయమని ప్రతి కష్టపడ్డ కార్యకర్తను కాంగ్రెస్ ప్రభుత్వం తగిన సమయంలో సందర్భాన్ని బట్టి ప్రతి కార్యకర్తకు గుర్తింపునిస్తుందని జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా జరిగిందని తెలిపారు.నవీన్ యాదవ్ హైదరాబాదులో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న పథకాలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి మంచి పనులు ప్రజలకు ఏం చేస్తుందో అనే విషయాలను ప్రజలకు తేటతెల్లమ్ చేశారని అంతేకాకుండా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న పథకాలపై ప్రజలకు నమ్మకం వచ్చిందని రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ భారతదేశంలోని ఒక ప్రజాశక్తిగా తయారవుతుందని జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ గెలుపుతో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరిందని తెలిపారు.ఈ విజయం టిఆర్ఎస్ పార్టీ ఒక చెంపపెట్టు అని ప్రజలు ఎప్పుడు ప్రజలకు మంచి చేసే వారిని విశ్వసిస్తారని చెప్పుడు మాటలకు ప్రజలను మోసం చేసే వారిని నమ్మరని ఈ సందర్భంగా తెలియజేశారు అంతేకాకుండా హుస్నాబాద్ పట్టణం నుంచి జూబ్లీహిల్స్‌లో ప్రచారం చేసిన ప్రతి కార్యకర్తకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. మరియు మన నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ ఇన్చార్జ్ మంత్రిగా ఉండి నవీన్ యాదవ్ గెలుపులో ముందు వరుసలో ఉన్నారన్నారు.గెలుపులో కీలక పాత్ర పోషించారన్నారు. సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య మాట్లాడుతూ ఇది కార్యకర్తల విజయమని కాంగ్రెస్ కార్యకర్తలు నియమ నిబద్ధతతో పనిచేసి నవీన్ యాదవ్ గెలుపులో ప్రత్యక్షంగా పరోక్షంగా తోడుగా ఉన్నారని అంతేకాకుండా నవీన్ యాదవ్ అనే వ్యక్తి ప్రజల మనిషి అని నిత్యం ప్రజలతో ఉండే మనిషి అని కాబట్టి జూబ్లీహిల్స్ ప్రజలు ఆశీర్వదించి పెద్ద ఎత్తున గెలిపించాలని ఈ సందర్భంగా అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బంక చందు కాంగ్రెస్ పార్టీ నాయకులు చిత్తారి రవీందర్ వెన్నె రాజు కోడముంజ మహేందర్ గంపల శ్రీనివాస్ కోమటి సత్యనారాయణ బూరుగు కృష్ణస్వామి బత్తుల రవీందర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లావుడియా బిఖ్యానాయక్ బాలయ్య పెరుమండ్ల నర్సాగౌడ్ మైదంశెట్టి వీరన్న మరియు మాజీ కౌన్సిలర్లు చిత్తారి పద్మ వల్లపు రాజు భూక్య సరోజన మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్ని నిర్ణయాలు మంత్రి తీసుకుంటున్నప్పుడు కమిటీలు ఎందుకు..?

## - మాజీ ఎమ్మెల్యే ఓడితెల సతీష్ కుమార్



విజన్ ఆంధ్ర నవంబర్ 14 భీమదేవరపల్లి : కొత్తకొండ వీరభద్రస్వామి జాతర ఏర్పాట్లను మంత్రి పొన్నం స్వయంగా పర్యవేక్షిస్తుంటే ప్రత్యేక కమిటీల ఏర్పాటు అవసరమేంటని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఓడితల సతీష్ కుమార్ ప్రశ్నించారు. శుక్రవారం ములుకనూర్‌లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన ఆయన, గత జాతరలో ఎదురైన సమస్యలు పునరావృతం కాకుండా పారదర్శకతతో, అందరినీ గౌరవించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతరకు తానే టికెట్ కొనుగోలు చేస్తున్నానని మంత్రి చెప్పడం తగదని, నాయకుల హోదాకు తగ్గ గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు అసౌకర్యం లేకుండా పాస్‌ల కేటాయింపు, ట్రాఫిక్ నిర్వహణలో స్పష్టత పాటించాలని సూచించారు. ములుకనూర్ అంబేద్కర్ చౌరస్తా అభివృద్ధి అత్యవసరమని, అవసరమైతే భూమి కొనుగోలు చేసి,రోడ్లను సరిచేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ శాఖ మంత్రి కాబట్టి హనుమకొండ–సిద్దిపేట మార్గంలో షటిలింగ్ సర్వీసులు, రాత్రి 10 గంటలకు ప్రత్యేక బస్సు నడపాలని కోరారు. బీసీ మంత్రిగా రిజర్వేషన్ల అమలు బాధ్యతను నిజాయితీగా నిర్వర్తించాలని సూచించారు.తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10,000 సరిపోదని, కనీసం రూ. 25,000 చొప్పున ఇవ్వాలని, మరణించిన కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సురేందర్, మాజీ ఎంపీపీ సంగ సంపత్, మహేందర్ రెడ్డి, బిక్షపతి, నవాబ్ పాషా, సదానందం, రాజు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపు...పార్టీ శ్రేణుల సంబరాలు



వాజేడు,నవంబర్14(విజన్ ఆంధ్ర):జూబ్లీహిల్స్ ఉపఎన్నిక విజయంపై వాజేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సంబరాలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో 24,711 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించడంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు టపాసులు పేల్చి, స్వీట్లు ఒకరికొకరు తినిపించుకొని, శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విక్రాంత్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు, పథకాలకు ఆకర్షితులై జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించారన్నారు. ఇదే విధంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కష్టపడి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఘనవిజయం సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దత్తులూరి విశ్వనాథ ప్రసాదరాజు, వత్సవాయి జగన్నాథ రాజు,తల్లడి ఆదినారాయణ,దాట్ల సీతారామరాజు,కాకర్లపూడి కళ్యాణ్,ఖాజావలి,ఎల్లయ్య, గుద్దేటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సేవలో అగ్రగామి ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్

**ప్రజల వినతులకు వేగవంతమైన స్పందన**

**- అభ్యర్థులుకు హామీలు**

**పేట్ బషీరాబాద్‌లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రద్దీ**

**ప్రజా సమస్యల పరిష్కారానికే మా కట్టుబాటు : బిఆర్ఎస్ ఎల్పీ విప్ కె.పీ. వివేకానంద్**



పేట్ బషీరాబాద్, నవంబర్ 14: (విజన్ ఆంధ్ర) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజాసేవలో అగ్రగామిగా నిలుస్తున్న బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్ ని శుక్రవారం పేట్ బషీరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి వినతులు, ఆహ్వానాలు అందజేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ అంశాలను ఎమ్మెల్యే కి తెలియజేస్తూ వచ్చిన ప్రతినిధులతో ఆయన సవివరంగా చర్చించి త్వరితగతిన పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజా సంక్షేమమే తాను చేపట్టే ప్రతి కార్యక్రమానికి ప్రథమ ప్రాధాన్యతగా ఉంటుందని ఎమ్మెల్యే వివేకానంద్ స్పష్టం చేశారు.“ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటూ సమస్యలు తెలుసుకుని పరిష్కరించడమే మా ధ్యేయం అన్నారు. రానున్న రోజుల్లో కూడా ఇదే విధంగా ప్రజా సంక్షేమాన్ని పరమావధిగా చేసుకుని పని చేస్తాం” అని ఎమ్మెల్యే తెలిపారు. క్యాంప్ కార్యాలయంలో రోజురోజుకు ప్రజల రద్దీ పెరగడం, ప్రజలు ఎమ్మెల్యేపై ఉంచిన విశ్వాసానికి నిదర్శనం అని అక్కడి నాయకులు పేర్కొన్నారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు

## - పిఎసియస్ చైర్మన్ యాదవ రెడ్డి



గంభీరావుపేట నవంబర్ 13 (విజన్ ఆంధ్ర) గంభీరావుపేట మండలం నాగంపేట జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలను గురువారం రోజున జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్ సందర్శించారు. సందర్శనలో భాగంగా పాఠశాలలోని రికార్డులు పరిశీలించి, . ఉపాధ్యాయుల డైరీ, యూనిట్ ప్లాన్ రిజిస్టర్ లను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనం పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం స్వచ్ఛమైన ఆహార అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలయ్య తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేల

**ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల మరిగడ్డలో ఘనంగా బాలల దినోత్సవం**



వేములవాడ ఆర్ సి నవంబర్ 14 (విజన్ ఆంధ్ర) : బాలల దినోత్సవం పురస్కరించుకొని చందుర్తిలోని ప్రాథమిక పాఠశాల ఎస్సీ కాలనీ మర్రిగడ్డలో ఘనంగా బాలల దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించడం జరిగింది. ఈ సందర్భంగా చిత్రలేఖనం, పాటలు పాడడం, నృత్యాలు చేయడంతో పాటు బెలూన్స్ తో చేసిన జోకర్ బెలూన్ మ్యాన్ తో సరదాగా ఆడుతూ పాడుతు గడిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భార్గవి, ఉపాధ్యాయులు రామస్వామి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ జయ, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులే భారతదేశ భవిష్యత్తు



భద్రాద్రి కొత్త గూడెం, పినపాక, నవంబర్14(విజన్ ఆంధ్ర): విద్యార్థులే భారతదేశ భవిష్యత్తు అని నమ్మిన వ్యక్తి చాచా నెహ్రూ నేటి బాలురే రేపటి పౌరులనే నినాదం తో పిల్లల పై ప్రేమానురాగాలు చూపిన భారత దేశ మొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా మండలంలోని ఇ.బయ్యారం క్రాస్ రోడ్డు ఎక్స్ లెంట్ భాషా హైస్కూల్లో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలు ఆటపాటలతో ఘనంగా నిర్వహించారు. ఎక్సలెంట్ విద్యాసంస్థల చైర్మన్ యూసఫ్ షరీఫ్, కరస్పాండెంట్ ఖాదర్ పాల్గొన్నారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతాలైన పినపాక, కరకగూడెం మరియు మంగపేట మండలాలలోని పేద విద్యార్థులకు ఎక్స్లెంట్ విద్యా సంస్థలు నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా సాధారణమైన విద్యార్థులతో అసాధారణ ఫలితాలను సాధిస్తూ విద్యార్థులకు మంచి పునాదులు వేయటమేమే కాకుండా క్రీడలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ముందుకు వెళ్లే విధంగా ప్రోత్సాహన్ని అందిస్తూ ఏజెన్సీ ప్రాంతంలో ఎక్సలెంట్ భాష హై స్కూల్ తనదైన ముద్ర వేసుకుంది. నాలుగు రోజుల నుండి బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు నిర్వహిస్తున్న క్రీడ పోటీలు ఎక్సలెంట్ భాష హై స్కూల్ డైరెక్టర్ బండారు నరేంద్ర ప్రిన్సిపల్ అంకం సురేష్ పర్యవేక్షణలో ప్రశాంతంగా శుక్రవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా డైరెక్టర్ బండారు నరేంద్ర మాట్లాడుతూ విజేతలకు సోమవారం పాఠశాలలో కల్చరల్ ఆక్టివిటీస్ నిర్వహించి ముఖ్య అతిధుల చేత బహుమతులను ప్రధానం చేయనున్నట్లు తెలిపారు.

# కొల్లాపూర్ ఆర్ ఐ డి పాఠశాలలో ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు



కొల్లాపూర్ నవంబర్ 14 : (విజన్ ఆంధ్ర) : కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో ఉన్న ఆర్ ఐ డి ప్రభుత్వ పాఠశాలలో చిల్డ్రన్స్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ వేడుకల్లో పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు కొల్లాపూర్ మండల విద్యాధికారి పి ఇమ్మాన్యుయల్ పాల్గొని ముందు నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ,భారత దేశ మొదటి ప్రధాని అయిన జవహర్లాల్ నెహ్రూ గురించి, ఆయన చేసిన ఉద్యమాల గురించి, ఆనాడు ఉన్న పరిస్థితులను గురించి విద్యార్థులకు వివరించాడు. తదనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రసంగించారు, విద్యార్థులందరూ ఇట్టి కార్యక్రమంలో సంతోషంగా నృత్యాలు, పాటలు పాడడం జరిగిందని , మధ్యాహ్న భోజనంలో విద్యార్థులందరికీ కూడా కలర్ రైస్ ,మసాలా గుడ్ల పులుసు, సేమ్యాతో కూడిన పాయసం ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. అలాగే కలాం డైరీ వాళ్ళు ఇచ్చినటువంటి ఫిలిదెలపియా, వందేమాతరం ఫౌండేషన్, క్లాస్మేట్ క్లబ్ వాళ్లు ఇచ్చిన కలం డైరీలను విద్యార్థిని విద్యార్థులకు ఎంఈఓ ఉపాధ్యాయులు అందజేశారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ఎస్ జి స్పోర్ట్స్ లో షాట్ పుట్ త్రోలో ఆర్ ఐ డి పాఠశాల విద్యార్థిని యాస్మిన్ బేగం జిల్లాలో మొదటి స్థానం పొందిన విద్యార్థిని నీ ఎంఈఓ అభినందించారు. ఆ పోస్టులకు వెళ్లిన విద్యార్థిని విద్యార్థులకు అందరికీ సర్టిఫికెట్స్ మండల ఎంఈఓ ఆధ్వర్యంలో విద్యార్థులకు అందజేశారు.అలాగె విద్యార్థిని విద్యార్థులకు ఆర్ బి ఎస్ కె కొల్లాపూర్ వాళ్ల ఆధ్వర్యంలో విద్యార్థులందరికీ కూడా హెల్త్ చెకప్ చేయించారు. అదేవిధంగా కొంతమంది విద్యార్థులకు బ్లడ్ తక్కువగా ఉందవి డాక్టరు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ డి పాఠశాల ఉపాధ్యాయులు వైద్య సిబ్బంది ఇతర ఫౌండేషన్ సంఘం సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 14,( విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని భవిత కేంద్రంలో అమన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరుంచూ శ్రీకాంత్ రెడ్డి, మాజీ డిసిసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్ హాజరయ్యారు.ప్రత్యేక అవసరాలు గల చిన్నారులతో కలిసి అతిథులు కేక్ కట్ చేసి వారికి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ..అమన్ ఫౌండేషన్ ప్రతి సంవత్సరం కూడా భవిత కేంద్రంలోని అంగవైకల్యాలు కలిగిన విద్యార్థుల కోసం అంకితభావంతో సేవా కార్యక్రమాలు నిర్వహించడం నిజంగా అభినందనీయం అని... ప్రభుత్వ,ప్రైవేట్ సంస్థలు కలిసి ఇలాంటి పిల్లలకు మరిన్ని అవకాశాలు, మరింత మద్దతు అందించే దిశగా ముందుకు రావాలి అని పిల్లలకు అవసరమైన ప్రేమ, శ్రద్ధ, ప్రోత్సాహం ఇవ్వడం మనందరి సామూహిక బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో అమన్ ఫౌండేషన్ అధ్యక్షులు అర్ఫాత్ ఖాన్, వైస్ ప్రెసిడెంట్ పరమేశ్వర్, ఐ.ఆర్.ఈ.పి.లు పుష్పవేణి, రాజన్న, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అజీమ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# బోథ్ నియోజకవర్గంలో ఘనంగా జూబ్లీహిల్స్ గెలుపు సంబరాలు

**మన బీసీ బిడ్డను ఓడించడానికి బిఆర్ఎస్ నాయకులు చాలా విశ్వప్రయత్నాలు చేశారు,కానీ జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారు - ఈ విజయం కాంగ్రెస్ పాలనపై ప్రజలకున్న నమ్మకానికి నిదర్శనం - ఆడే గజేందర్**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వచ్చే స్థానిక ఎన్నికల్లో కూడా బోథ్ నియోజకవర్గంలో 10కి 10 జడ్పీటీసీలు కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 14, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం లో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు అభివృద్ధికే జూబ్లీహిల్స్ ప్రజలు పట్టం కట్టారని బోథ్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. నేరడిగొండ మండల కేంద్రం లో పెద్ద ఎత్తున హాజరైన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి బాణ సంచా కాల్చి సంబరాలు జరిపారు. ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకొని విజయోత్సాహాన్ని పంచుకున్నారు. తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనకు ఇది ఒక రెఫరెండమని నియోజకవర్గం ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఎన్ని అసత్య ప్రచారాలు చేసినా ప్రజలు ఆ పార్టీని విశ్వసించలేదన్నారు. ఇదే ఊపుతో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేసారు.గెలిచిన నవీన్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలియచేస్తూ ఓట్లేసి గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో బోథ్ నియోజకవర్గం లోని అన్ని మండలాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పండిట్ జవహర్ లాల్ నెహ్రూ గారి జయంతి జాతీయ బాలల దినోత్సవం



నిర్మల్ నవంబర్ 14 (ఖానాపూర్ విజన్ ఆంధ్ర): ఖానాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పుల మాల వేసి ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు . జవహర్‌లాల్ నెహ్రూ 14 నవంబర్ భారత తొలి ప్రధాని,స్వాతంత్ర్య సమర నాయకుడు, భారతీయ వలసవాద వ్యతిరేక జాతీయవాది , లౌకిక మానవతావాది , సామాజిక ప్రజాస్వామ్యవాది , న్యాయవాది మరియు రాజనీతిజ్ఞుడు, 20వ శతాబ్దం మధ్యకాలంలో భారతదేశంలో ప్రధాన వ్యక్తి సూచించారు..

## వినాయకుడి సేవలో ఆంధ్రప్రదేశ్ రాష్ట డిప్యూటీ సీఎం ఓఎస్డి



కాణిపాకం, నవంబర్ 14 ( విజన్ ఆంధ్ర ) : స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం శ్రీ స్వామి వారిని ద ర్శిం చు కు న్న ఆంధ్రప్రదేశ్ రాష్ట డిప్యూటీ సీఎం ఓఎస్డి మధుసూదన్, కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్, ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఐరాల ఎంపీడీవో, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు ఉన్నారు.

## కాణిపాకం శ్రీ స్వామి వారి గో సంరక్షణ ట్రస్ట్ కి రూ .1,01,116/- విరాళం



కాణిపాకం, నవంబర్ 14 ( విజన్ ఆంధ్ర ) : స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం శ్రీ స్వామి వారి దేవస్థానం గో సంరక్షణ ట్రస్ట్ కి విరాళం – 1,01,116/- రూపాయలు, (డి.డి) దాత వెంకట్ కుమార్ వారి కుటుంబ సభ్యులు తిరుపతి వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసిన ఏఈవోలు రవీంద్ర బాబు, ధనపాల్, సిఎఫ్ఓ నాగేశ్వరరావు టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు ఉన్నారు.

## ఆరోగ్య కళాశాల కార్యక్రమం

బజార్ హత్నూర్: నవంబర్ 14 (విజన్ ఆంధ్ర)ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆరోగ్య జాతర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యక్తిగత పరిశుభ్రత, మానసిక ఆరోగ్యం అలాగే ఆంటీ డ్రగ్స్ పై అవగాహనా కల్పించారు. స్మార్ట్ ఫోన్ ను ఎక్కువ సేపు చూడకుండా, అవసరం వరకే వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సునీల్, స్పెషల్ ఆఫీసర్ జ్ఞానేశ్వర్, అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ గెలుపు ప్రజల గెలుపు- సోనాల మండల కాంగ్రెస్

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 14, (విజన్ ఆంధ్ర) జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాల్లో కాంగ్రెస్ గెలుపొందిన సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా సోనాల మండల కేంద్రంలో సంబరాలు చేసి టపాకాయలతో స్వీట్లతో శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

ఈ సందర్భంగా సీనియర్ నాయకులు విజయ్ భాస్కర్ రెడ్డి, మాట్లాడుతూ జూబ్లీహిల్స్ లో గెలుపు ప్రజల గెలుపని ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ ఫలాల ను చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి నవీన్ యాదవ్ కు పట్టం కట్టారని రానున్న స్థానిక ఎన్నికల్లో ఇది పునాది మెట్టుగా నిలిచి స్థానిక ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని, ఈ విజయాన్ని అందించిన జూబ్లీహిల్స్ ప్రజలకి ధన్యవాదములు తెలిపారు

ఇట్టి కార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల, పట్టణ అధ్యక్షులు అనిల్, నాయకులు, గాజుల పోతన్న, కసిరే పోతన్న , పిఎసిఎస్ డైరెక్టర్ పోశెట్టి, జుంగాల భోజన్న, రాము, మాజీ సర్పంచ్ వినోద్, రాందాస్, సుదర్శన్, అమృత్ రావు, శ్రీనివాస్, సుధీర్, సోమన్న, మాధవరావు పటేల్, ప్రకాష్, జ్ఞానేశ్వర్, మహిమూద్, అంకుష్, ప్రకాష్, ఇస్రు పటేల్, లాల్ రామ్, బండు, జాలం సింగ్, తదితరులు పాల్గొన్నారు

## జిల్లా కేంద్రంలో లాహోజి సాల్వే జయంతి

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 14, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో స్థానిక లాహోజి చౌక్లో లాహోజి జయంతి సందర్భంగా జండా ఎగిరేయడం జరిగింది ఈ సందర్భంగా భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షుడు షేక్ షకీల్ మాట్లాడుతూ.... చరిత్రలో కొన్ని విషయాలు దాచబడి ఉంటాయని అలాంటి ముఖ్యమైన దాచబడిన విషయమే లాహోజి సాల్వే గారి జీవిత చరిత్ర అని... వ్యాయామ శిక్షకుడైన సాల్వే గారు మహాత్మ జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే దంపతులకు... సావిత్రిబాయి పూలే గారు దేశంలో మహిళలకు తొలిసారిగా.. చదువు చెప్పడం ప్రారంభించినప్పుడు... తన వ్యాయామశాలను తరగతి గదిగా మార్చి.. పూలే దంపతులకు ఇవ్వడం జరిగిందని... ఈ సందర్భంగా గుర్తు చేశారు... ఈ కార్యక్రమంలో వాసుదేవ్ రమాకాంత్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు..- ఎంపీడీవో ఆంజనేయులు.

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 14, (విజన్ ఆంధ్ర) మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని ఆదిలాబాద్ జిల్లా బేల ఎంపీడీవో ఆంజనేయులు అన్నారు. శుక్రవారం మండల కార్యాలయంలో బేల మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఎంపీడీవో అధ్యక్షతన ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఆంజనేయులు మాట్లాడుతూ...బాలలకు సురక్షితమైన ఎదిగే వాతావరణం అందించడం కొరకు మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీ పర్యవేక్షణ చేస్తుందన్నారు. ఏర్పాటు చేసిన కమిటీ ద్వారా ప్రతి రెండు మూడు నెలల కు ఒక్కసారి సమావేశం తో పాటు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధింత మండలం అధికారులకు ఆదేశాలు ఇవడం జరుగుతుందన్నారు. మండలంలో బాల కార్మికులు, బాల్య వివాహాలు లేని మండలం గా మార్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అనంతరం చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ స్వామి పలు విషయాలు, చట్టాలపై శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నయాబ్ తహసిల్దార్ రామన్ రావు, ఎస్సై ప్రవీణ్, ఎంఈవో సీసీ అతుల్, ఏపిఎం దయాకర్ , ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత, సిహెచ్ఎల్ సూపర్వైజర్ అనిల్, కోఆర్డినేటర్ వినోద్, సూపర్వైజర్ కిరణ్ లు పాల్గొన్నారు.

## బేల లో భారతీయ జనతా పార్టీ శ్రేణుల సంబరాలు

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 14, (విజన్ ఆంధ్ర ) బీహార్ లో ఎన్నికల్లో బీజేపీ గెలవడంతో శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా బేల మండలంలోని స్థానిక శివాజీ చౌక్ ఆ పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకున్నాయి. ఈ సందర్భంగా నాయకులు బీజేపీ మండల అధ్యక్ష వేట్పల్లి ఇంద్ర శేఖర్,అన్నారు. ఈ కార్యక్రమంలో ఠాక్రే మురళీధర్, సందీప్, గణేష్,నవీన్, శివకుమార్, మోరేశ్వర్, సంజయ్, దత్త, పాల్గొన్నారు.



## బోథ్ లో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్, కేజీబీవీ పాఠశాలల్లో బాల్య వివాహ ముక్త్ భారత్ క్యాంపెయిన్

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 14, (విజన్ ఆంధ్ర) బాల్య వివాహ రహిత తెలంగాణ రాష్ట్రం నిర్మించాలని శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రం లోని సోషల్ వెల్ఫేర్ పాఠశాల కే జి బి వి పాఠశాల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా మిషన్ శక్తి ఆధ్వర్యంలో పిల్లలకి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు బాల్యవివాహాల వలన కలిగే అనర్థాల పై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది అదేవిధముగా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా 7 8 9 10 తరగతి పిల్లలతో కిషోరీ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లోని బాలికలందరికి , వారి తల్లిదండ్రులకు బాల్య వివాహాలపై చైల్డ్ హెల్ప్ లైన్ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీష్ మాట్లాడుతూ బాల్య వివాల వల్ల జరిగే అనర్థాలను వివరించి పిల్లలకి ఏ విధమైన సహాయం కావాలన్నా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ను సంప్రదించాలని తెలిపారు బాల్య వివాహాలకు సంబంధించి సమాచారాన్ని 1098 నెంబర్ కి తెలియజేయాలని



తెలియజేసిన వారి వివరాలను చాలా గోప్యంగా ఉంచబడతాయని వారు ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో డి హెచ్ ఈ డబ్ల్యు ఆర్థిక అక్షరాస్యత నిపుణుడు నిఖిలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో లో భాగంగా ఆడపిల్లల సంరక్షణ గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ గెలుపు, పార్టీ శ్రేణుల సంబరాలు

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 14, (విజన్ ఆంధ్ర) జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు నిదర్శనమని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి భారీ మెజారిటీతో గెలుపొందడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఒకరినొకరు మిఠాయిలు తినిపించుకొని విజయోత్సవాన్ని జరుపుకున్నారు. సోనియా, రాహుల్ గాంధీ,రేవంత్ రెడ్డికి అనుకూలంగా పార్టీ శ్రేణులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ విజయంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఉమ్మడి జిల్లా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ల పాత్ర కీలకంగా ఉందని, ప్రచారంలో వారికి అండగా ఆదిలాబాద్ జిల్లా నుంచి ప్రత్యేక కార్యకర్తల బృందాన్ని పంపించడం జరిగిందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని, అందువల్లే ఈ గెలుపు సాధ్యం అయిందని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ రెండేళ్ల పాలనకు నిదర్శనం అని,

**జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ప్రజా పాలనకు నిదర్శనం:**

**- కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి**



కాంగ్రెస్ పరిపాలనపై ప్రజలు సంతృప్తితో ఉన్నారని అన్నారు.మరో 8 సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నార్నూర్ మాజీ సర్పంచ్ గజాన నాయక్, మాజీ కౌన్సిలర్ ముర్తుజా, మాజీ పట్టణ అధ్యక్షుడు వసీం, మన్సూర్ ఖాన్,బషీర్ బాయ్, దత్తు,నవీద్ ఖాన్, అఫ్సర్ ఖాన్, అలీమ్ భాయ్, ఫహీం ప్రవీణ్,నవీన్ రెడ్డి, రంజిత్ రెడ్డి, కుదురుపాక సురేష్, అట్ల గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శంకర్పల్లిలో యాంటీ-డ్రగ్ అవగాహన కార్యక్రమం విజయవంతం



**మాదకద్రవ్యాల ముప్పుపై విద్యార్థుల్లో జాగృతి: నార్కోటిక్స్ బ్యూరో అవగాహన శిబిరం**

**డ్రగ్ ప్రమాదాలపై చైతన్యం: నిపుణుల సూచనలతో ప్రత్యేక కార్యక్రమం**

**సోషల్ మీడియా ద్వారా పెరుగుతున్న డ్రగ్ ముప్పుపై హెచ్చరిక**

శంకర్పల్లి,నవంబర్14(విజన్ఆంధ్ర) : ఐసీఎఫ్ఏఐ ఫౌండేషన్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్కు చెందిన ఆంటీ–నార్కోటిక్ సెల్ 'నిరామయ తరంగ' మరియు తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో సంయుక్తంగా నిర్వహించిన మాదకద్రవ్యాల నివారణ కార్యక్రమం శుక్రవారం విజయవంతంగా ముగిసింది. విద్యార్థుల్లో డ్రగ్స్ దుష్ప్రభావాలు, సోషల్ మీడియా ద్వారా విస్తరిస్తున్న మాదకద్రవ్య ముప్పు, బాధ్యతాయుత నిర్ణయాల మీద అవగాహన పెంపునకు ఈ కార్యక్రమం దోహదపడింది. కార్యక్రమానికి ఇన్చార్జ్ వైస్ ఛాన్సలర్ టి. కోటిరెడ్డి, టీజీఎనేబీ స్పెషల్ ఎస్పీ పి. సీతారాం, మాజీ డిజిపి టి. పి. దాస్, రిజిస్ట్రార్ డా. విజయలక్ష్మి, టీజీఎనేబీ సీనియర్ అధికారి స్టినికస్ రావు తదితరులు హాజరయ్యారు. వందేమాతరం తో కార్యక్రమం ప్రారంభమైంది. స్వాగత ప్రసంగంలో నోడల్ ఆఫీసర్ వి. మధుసూదనరావు 'నిరామయ తరంగ' లక్ష్యాలను వివరించారు. విద్యాసంస్థలు డ్రగ్ నివారణలో ముందుండాలని వైస్ ఛాన్సలర్ కోటిరెడ్డి పిలుపునిచ్చారు. యువతలో అవగాహన, క్రమశిక్షణ అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. ప్రధాన అతిథి ఎస్పీ సీతారాం మాదకద్రవ్య నెట్వర్కుల పని తీరు, యువతపై వాటి ప్రభావాలను వివరించారు. చిన్న అలవాట్లు పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు.

మాజీ డిజిపి టి. పి. దాస్ నిజ జీవిత సంఘటనలను పంచుకున్నారు. భవిష్యత్తు కోసం డ్రగ్స్కు దూరంగా ఉండాల్సిన అవసరాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఈగిల్ ఫోర్స్ నిర్వహించిన ఇంటరాక్టివ్ యాక్టివిటీల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొన్నారు. క్రమశిక్షణ, నిర్ణయ సామర్థ్యం, జట్టు భావంపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. క్లబ్ ఐనా సభ్యులు వినీతా, కీర్తి రెడ్డి, విద్యార్థి ప్రతినిధులు హర్షిత్, శ్రేయ గుప్తా కార్యక్రమ నిర్వహణలో భాగమయ్యారు. రిజిస్ట్రార్ డా. విజయలక్ష్మి అందరికీ ధన్యవాదాలు తెలియజేయగా, జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది.

# డబ్బా ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం



కోరుట్ల ఆర్సీ, నవంబర్ 14 ( విజన్ ఆంధ్ర ) : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉదయం పేరెంట్స్, టీచర్స్ లకు మీటింగ్ ఏర్పాటు చేశారు. కాగా విద్యార్థులకు స్వయం పరిపాలన విద్యార్థులే ఉపాధ్యాయులుగా మరియు సాంస్కృతిక, ఆట-పాటల కార్యక్రమలు నిర్వహించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు బహుమతులు అందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు తనుగుల రమేష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లింగంపల్లి లక్ష్మి, ఉపాధ్యాయులు మండలోజు అశోక్, అల్లకట్టు సత్యనారాయణ, చిలుముల రాజేష్, ఆడెపు నరేష్, అల్లాడి హరి ప్రసాద్, బొల్లు శంకర్, గైని జ్యోతి, వేముల మౌనిక, వడ్డేపల్లి ప్రవీణ్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీహార్ ఎన్నికల్లో బిజెపి విజయం పట్ల సంబరాలు చేసుకున్న బిజెపి నాయకులు

బద్వేలు, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర) బీహార్ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా బద్వేలు నాలుగు రోడ్ల కోడలు శుక్రవారం సాయంత్రం బిజెపి సీనియర్ నాయకుడు పెద్దిరెడ్డి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో పార్టీ విజయదుందుభి మ్రోగించిందని ఇదేవిధంగా ప్రతి రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల్లో విజయం సాధిస్తుందని ఆయన అన్నారు అనంతరం తిప్పలూరు రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీ దేశంలో నరేంద్ర మోడీ. నాయకత్వంలో ఎంతో అభివృద్ధి చెందిందన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వెంకటసుబ్బయ్య, బిజెపి యువ నాయకులు పవన్ కుమార్, తిరుపతి, రామకోటి రాజు, రామయ్య, బిజెపి కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# నిర్లక్ష్యానికి గురైన చేవెళ్ల స్టేడియం

## - పునరుద్ధరణ కోరుతున్న స్థానికులు



చేవెళ్ల,నవంబర్ 14 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల స్టేడియం పూర్తిగా నిర్లక్ష్యానికి గురై అవ్యవస్థకరంగా మారింది. మైదానం అంతా అడవి మొక్కలు, పిచ్చి చెట్లు విస్తరించి పెరగడంతో స్టేడియం దుర్దశాకరంగా మారిపోయింది. ఈ దట్టమైన మొక్కల్లో పాములు సంచరిస్తుండటంతో ఉదయం, సాయంత్రం వ్యాయామానికి వచ్చే ప్రజలు, క్రీడాభ్యాసానికి వచ్చే యువత భయంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లక్షల రూపాయలు వెచ్చించి తయారు చేసిన ఈ క్రీడా వేదిక నిర్వహణ పూర్తిగా లాక్కుపోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాకింగ్ ట్రాక్, గ్రౌండ్ ప్రాంతాలు, మైదానం చుట్టుపక్కల భాగాలన్నీ అడవి మొక్కలతో నిండిపోవడంతో వినియోగం లేని పరిస్థితి నెలకొంది. స్టేడియం పునరుద్ధరణ కోసం సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకొని శుభ్రపరిచే పనులు, నిర్వహణ కార్యక్రమాలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# చిన్నారుల కన్నీళ్లను తుడిచిన పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

## - అనాథలైన చిన్నారులకు పెద్దసాయం



చేవెళ్ల,నవంబర్ 14 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల బస్సు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన హాజీపూర్ గ్రామానికి చెందిన భవానీ, శివలీల ఇద్దరి పరిస్థితి "చేవెళ్ల న్యూస్" వాట్సాప్ గ్రూపులో చర్చకు రావడంతో సభ్యులను కలచివేసింది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ముందుకు వచ్చి చిన్నారుల చదువు, భవిష్యత్తు కోసం రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందించారు. కార్తీక్ రెడ్డి చూపిన ఈ మానవీయ స్పందనకు గ్రూప్ సభ్యులతో పాటు స్థానిక ప్రజలు అభినందనలు తెలిపారు. చిన్నారుల భవిష్యత్తు కోసం మరింత మంది ముందుకు రావాలని కార్తీక్ రెడ్డి పిలుపునిచ్చారు.

# చిల్డ్రన్ డే



## - నేటి బాలలే రేపటి పౌరులు

## - రేపటి తరాల భవిష్యత్తు భుజస్కందాలపై మోస్తూ చిన్నారులకు చిల్డ్రన్ డే శుభాకాంక్షలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 14(విజన్ఆంధ్ర) : నేటి బాలలే రేపటి పౌరులని, రేపటి తరాల భవిష్యత్తు తమ భుజస్కందాలపై చిన్నారులకు చిల్డ్రన్ డే శుభాకాంక్షలు తెలియజేస్తూ కామారెడ్డి జిల్లా కేంద్రంలోని విద్యానగర్ కాకతీయ స్కూల్లో చిల్డ్రన్ డే ను ఘనంగా నిర్వహించారు. స్కూల్ యాజమాన్యం చిన్నారులకు దేశభక్తి, స్వతంత్ర సమరయోధుల స్ఫూర్తి పై అవగాహన కలిగిస్తూ చిన్నారులకు పోలీస్, డాక్టర్, ఏఎన్ఎం, వాచ్మెన్, పోస్ట్ మెన్, సిస్టర్ తదితర వేషధారణలో చిన్నారులను ఆయా వేషధారలో అలంకరించి దేశభక్తిపై అవగాహన కల్పించారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరం

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

పరిగి, నవంబర్ 14(విజన్ ఆంధ్ర ): అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన 103 లబ్ధిదారులకు 32,93,500 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పరిగి ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి శుక్రవారం పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిదని అన్నారు. వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు యేటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఇంజనీర్స్ క్వాటర్స్ ను త్వరితగతిన పూర్తి చేయాలి...

## బిజెనకో డైరెక్టర్ కి టి జి పి ఇ ఏ నాయకుల వినతి ...

భద్రాద్రికొత్తగూడెం ,పినపాక, నవంబర్14(విజన్ఆంధ్ర): బిటిపిఎస్ టౌన్ షిప్ లో నిర్మితమవుతున్న డిపార్ట్మెంట్ ఇంజనీర్స్ క్వార్టర్స్ ని త్వరితగతిన పూర్తి చేయాలని ( తెలంగాణ పవర్ ఇంజనీర్ అసోసియేషన్ ) బిటిపిఎస్ బ్రాంచ్ నాయకులు జెన్కో డైరెక్టర్ (సివిల్) అజయ్ ను కోరారు. పినపాక మణుగూరు మండల సరిహద్దు ప్రాంతంలో బిటిపిఎస్ సందర్శనకు గురువారం వచ్చిన క్రమం లో టి జి పి ఈ ఏ బ్రాంచ్ కార్యదర్శి ఎస్. శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు కలిసి వినతి పత్రం ఇచ్చారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న టౌన్ షిప్ లో ఎస్బిఐ సేవలు, ఏటీఎం సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. కోల్ ప్లాంట్లోని ఉద్యోగుల కోసం సర్వీస్ బిల్డింగ్ నిర్మించాలని సూచించారు. కోల్ ప్లాంట్ లో స్టోరేజ్ షెడ్స్ నిర్మించాలని..దీనివల్ల వర్షాలు పడిన బొగ్గు తడవకుండా ఉంటుందని వివరించారు. దుమ్ముగూడెం లోనే సీతారామ ఎత్తిపోతల పథకం పై జలవిద్యుత్ కేంద్ర నిర్మాణ అవకాశాలను పరిశీలించాలని కోరారు. ఈ కార్యక్రమం లో అసోసియేషన్ నాయకులు రమణ, నరేష్, మహేష్, రవితేజ, ముకుంద్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ముసల్ రెడ్డి పల్లెలో ఘనంగా రుద్ర పూజ నిర్వహణ

కలసపాడు, నవంబర్ 14. (విజన్ ఆంధ్ర) మండలంలోని ముసల్ రెడ్డిపల్లె గ్రామంలో పెద్దిరెడ్డి రామకృష్ణారెడ్డి అయ్యప్ప, గృహమునందు ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో పరమ పూజ్య శ్రీ శ్రీ రవిశంకర్ గురూజీ శిష్యులు స్వామి ఆనంద్ వేద పండితులు చంద్రశేఖర్ మున్నా శర్మ లచే మహా రుద్ర పూజ ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆనంద్ స్వామీజీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో సద్భావముతో సంకల్పం చేసుకొని శివనామం జపిస్తూ మన చెవుల ద్వారా మననం చేసుకున్నట్లయితే సర్వ సౌకర్యాలు మానవులకు లభిస్తాయని తెలిపారు అలా కాకుండా మనసు ఒక చోట మనిషి ఒక చోట ఉంటే దాని ఫలితం మనం పొందలేమన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్, ప్రథమ స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బి యస్ నారాయణరెడ్డి గురు స్వాములు వెంకటరత్నం, ప్రసాదు,అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు పెద్దిరెడ్డి రామకృష్ణారెడ్డి అయ్యప్ప స్వాములకు అల్పాహారం ఏర్పాటు చేశారు ఇంతటి గొప్ప రుద్రాభిషేకం మా స్వగృహంలో ఏర్పాటు చేపించిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ స్వామీజీలకు వేదపండితులకు అర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి కి పరమ పూజ్య శ్రీ శ్రీ రవిశంకర్ గురూజీ కి పెద్దిరెడ్డి రామకృష్ణారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# విద్యార్థులకు జెయస్ఆర్ ట్రస్ట్ ద్వారా టై, బెల్ట్, షూ వితరణ

కల్లూరు,నవంబర్14(విజన్ ఆంధ్ర) : పట్టణం పరిధి కప్పల బంధం ప్రాథమిక పాఠశాల లోని 25 మంది విద్యార్థులకు జెఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా టై, బెల్ట్, షూ, సాక్స్ లను అందించారు. ఈ సందర్భంగా జెఎస్ఆర్ ట్రస్ట్ ప్రతినిధులు జాస్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కప్పల బంధం గ్రామస్తులగా మేము ఎప్పుడు సహాయ సహకారాలు అందిస్తామని, పాఠశాల అభివృద్ధికి జె యస్ ఆర్ ట్రస్ట్ [illegible] తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గన్నవరపు రామకోటేశ్వరావు, ఉపాధ్యాయురాలు ఎం నవ్య శ్రీ, మరియు గ్రామస్తులు జిల్లెళ్ళ కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# జూబ్లీహిల్స్ గడ్డ కాంగ్రెస్ పార్టీ అడ్డా



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) నవంబర్ 14 : జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే గా నవీన్ యాదవ్ గెలుపొందిన సందర్భంగా 122వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు ఆధ్వర్యంలో పీజేఆర్ విగ్రహం వద్ద మరియు వివేకానంద నగర్ కమాన్ వద్ద విజయోత్సవ సంబరాలు నిర్వహించడం జరిగింది సంజీవరెడ్డి, లింగయ్య, లక్ష్మీనరసయ్య,మల్లయ్య ఇబ్రహీం,ఆల్వాలా భాస్కర్, ముకయ్య, చందు సాగర్, పర్శరాములు,శివ సాగర్, కచ్చిగళ్ల రమేష్, దుర్గ రావు,నాగుల మల్లేష్,యాదగిరి, యూసఫ్, హనుమంతు, బాషిపాక యాదగిరి, మందుల నాగరాజు రాజు, సామ్ సన్,లక్ష్మణ్, స్వరూప, రాధాబాయ్, కవిత తదితరులు పాల్గొన్నారు

## ఈ నెల 16న కె పి హెచ్ బి కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం వనభోజనాలు



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) నవంబర్ 14: మియాపూర్ మెట్రో స్టేషన్ ప్రక్కనగల మయూర్ నగర్ వెళ్లే రోడ్డు పక్కన గ్రౌండ్లో కెపిహెచ్బి కమ్మ సంఘకార్తీకమాస వనభోజనాల ఏర్పాట్లు చేస్తున్నామని కమ్మ సోదర సోదరీమణులు అందరూ ఆదివారం జరిగే కార్తీక వన భోజన మహోత్సవానికి తప్పక హాజరుకావాలని నిర్వాహకులు కోరారు. ఈసారి జరగబోయే కమ్మ కార్తీక వనభోజనం మహోత్సవాల్లో ప్రత్యేకంగా తమ కులంలో ఉన్న పేద మధ్యతరగతి ప్రజలకు చేయూతని ఇచ్చే విధంగా ప్రణాళికలు చేస్తున్నామని, వనభోజనాలతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు విలువైన సందేశాలు ఉంటాయని వారు తెలిపారు...

## జూబ్లీహిల్స్ నవీన్ యాదవ్ గెలుపుతో బాలానగర్‌లో అంబరాన్నంటిన సంబరాలు



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) నవంబర్ 14 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్ యదవ్ గెలుపు సంబరాలు బాలానగర్ డివిజన్ లో కూకట్ పల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భారత్ కుమార్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కూకట్ పల్లి నియోజకవర్గ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి,బాలానగర్ డివిజన్ అధ్యక్షుడు మధుగౌడ్, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషెర్మన్ కమిటీ వైస్ చైర్మన్,బాలానగర్ డివిజన్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గజానంద్ శేఖర్, డిస్ట్రిక్ట్ ఎస్ సి సెల్ మెంబర్ జిల్లా శివ, మైనారిటీ నాయకుడు అక్రమ్, తిరుపతయ్య యాదవ్,పుట్టపగ రాము, సురేందర్, రాము సాగర్, పీటర్,నాగరాజు యాదవ్,ఇమ్రాన్,శ్రీకాంత్ ముదిరాజ్ , కాంగ్రెస్ శ్రేణులతో కలిసి బాణా సంచా కాల్చి, స్వీట్లు పంచుకున్నారు.

# జర్నలిస్టులకు వైద్య సేవలు అందించడంలో ఐఎంఏ గుంటూరు శాఖ ఆదర్శంగా నిలవాలి

## -సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు వినతి

గుంటూరు నవంబర్ 13: స్వాతంత్రానికి ముందు 1928లో స్థాపితమైన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఐఎంఏ ఏపీ శాఖకు అనుబంధంగా 150 కి పైగా ఆసుపత్రులు, 1600 మందికి పైగా వైద్యులతో నిరంతరాయంగా ప్రజలకు వైద్య, ఆరోగ్య చైతన్యం అందించడంలో గుంటూరు శాఖ ముందుందని సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు కొనియాడారు. నిరంతరం ప్రజల సమస్యలు, హక్కుల కోసం నిలిచే జర్నలిస్టులకు వైద్య సేవలు అందించడంలో కూడా ఆదర్శంగా నిలవాలని నిమ్మరాజు కోరారు. ఇటీవల ఐఎంఏ గుంటూరు శాఖ అధ్యక్షునిగా ఎన్నికైన డాక్టర్ సేవా కుమార్ ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపి శాలువాతో సత్కరించారు. 1987లో వైద్య కళాశాలలో చేరినప్పటి నుంచి డాక్టర్ సేవా కుమార్ తో తనకు గల సాన్నిహిత్యాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. పత్రికల్లో వ్యాసాలు తదితర పద్ధతుల్లో ప్రజారోగ్యంపై అవిరళ కృషి చేస్తున్న సేవా కుమార్ 1996లో సామాన్య ప్రజల కోసం సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ (ఎస్ హెచ్ ఓ) ను స్థాపించి తద్వారా విశేష సేవలంది స్తున్నారని అన్నారు. ముఖ్యంగా పేద ప్రజలకు కన్సల్టేషన్ ఫీజు తో ప్రమేయం లేకుండా తక్కువ చార్జీలతో కార్పొరేట్ స్థాయి వైద్య పరీక్షలు నిర్వహిస్తూ ఉండటాన్ని ప్రస్తావిస్తూ నిమ్మరాజు అభినందించారు. అవసరమైతే మరిన్ని రాయితీలు ఇవ్వడానికి కూడా సిద్ధమేనన్న సేవా కుమార్ సేవాభావాన్ని ఆయన ప్రశంసించారు. ఐఎంఏ అధ్యక్షుని హోదాలో నగరంలోని ఇతర ఆసుపత్రుల్లో కూడా ఉచిత కన్సల్టేషన్, రాయితీతో కూడిన వైద్య పరీక్షలు జర్నలిస్టులకు అందించేలా కృషి చేయాలని నిమ్మరాజు కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ సేవా కుమార్ మాట్లాడుతూ ఆసుపత్రుల నిర్వహణ రానురాను భారంగా మారుతోందని, రకరకాల పన్నులు ప్రత్యేకించి కమర్షియల్ విద్యుత్ చార్జీలు, ఆస్తిపన్ను, ఎక్విప్మెంట్ పై భారీ పన్నులు, సిబ్బంది జీతభత్యాలు తడిసి మోపెడౌతున్నాయని, అయినప్పటికీ జర్నలిస్టులకు మరింత వైద్య సేవలు అందించేందుకు తప్పనిసరిగా కృషి చేస్తానని అన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు పటిష్ట చర్యలు

మందమర్రి, నవంబర్ 14(విజన్ ఆంధ్ర) : రోడ్డు ప్రమాదాల నివారణకు తక్షణమే పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రామగుండం కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఆదేశాను మందమర్రి సర్కిల్ పోలీసులు శుక్రవారం కార్యాచరణను ప్రారంభించారు. మందమర్రి సర్కిల్ పరిధిలో గతంలో ప్రమాదాలు అధికంగా జరిగిన ప్రాంతాలను బ్లాక్ స్పాట్‌లు గుర్తించి, వాటిపై ప్రత్యేక దృష్టి సారించి, స్థానిక అధికారులతో కలిసి సంయుక్త తనిఖీ నిర్వహించారు. మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి,రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్,క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్,ఆర్ అండ్ బి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లతో పాటుగా బ్లాక్ స్పాట్‌లను పరిశీలించారు. శ్రీనివాస్ గార్డెన్ నుండి బొక్కలగుట్ట %శ% రోడ్ వరకు ఉన్న రహదారిపై, వాహనాల వేగాన్ని తగ్గించడం,రోడ్డు ప్రమాదాలను నివారించడానికి అవసరమైన చోట్ల స్పీడ్ బ్రేకర్లు, స్పష్టమైన సూచిక బోర్డులు,రాత్రి వేళల్లో రహదారిపై మంచి దృశ్యమానత కోసం రోడ్డు మధ్యలో లైటింగ్ వ్యవస్థ ఏర్పాటుకు సంబంధించిన చర్యలపై సంబంధిత అధికారులతో కూలంకషంగా చర్చించి, తక్షణమే అమలు చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారి దగ్గరలో నివసించే గ్రామ ప్రజలు కేవలం నిర్దేశిత ప్రదేశాల వద్ద మాత్రమే రోడ్డును దాటాలని, నిబంధనలు పాటించని పక్షంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు.రైతులు వారి యొక్క పశువులను రోడ్లపైకి విడిచిపెట్టవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్తులో రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నివారించడానికి మందమర్రి పోలీస్ ఈ కృషిని నిరంతరం కొనసాగిస్తుందని సిఐ తెలిపారు.




# సంస్కృతి స్కూల్‌లో చిల్డ్రన్స్ డే జోష్..

## - సాంస్కృతిక కార్యక్రమాలతో దుమ్మురేపిన విద్యార్థులు

## - వేషధారణతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన సర్దార్ పటేల్, సుష్మ స్వరాజ్

చేవెళ్ల,నవంబర్ 14 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల మున్సిపల్ పరిధి పామెన వార్డులోని సంస్కృతి స్కూల్‌లో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలు ప్రిన్సిపల్ రెహానా పర్యవేక్షణలో ఘనంగా జరిగాయి. భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్కూల్ ఆవరణ చిన్నారుల సందడితో కళకళలాడింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరైన స్కూల్ డైరెక్టర్ శశిపాల్ రెడ్డి, పాత్రికేయులు రాకేష్, రాజశేఖర్ రెడ్డి, రమేష్, ప్రవీణ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పిల్లలు దేశ భవిష్యత్తు.. వారి వ్యక్తిత్వ వికాసానికి విద్యతో పాటు విలువలు నేర్పడం ప్రతి ఉపాధ్యాయుడి బాధ్యత అన్నారు. ఇలాంటి సాంస్కృతిక వేడుకలు చిన్నారుల ప్రతిభను వెలికితీయడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు ఫ్యాన్సీ డ్రెస్, డాన్స్, స్పీచ్‌లతో అందరిని ఆకర్షించారు. ప్రత్యేకంగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ వేషధారణలో సర్దార్ పటేల్, డాక్టర్ వేషధారణలో సుష్మస్వరాజ్ అందరిని ఆకట్టుకున్నారు. వివిధ ఆటల పోటీల్లో మెరుగైన ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# 16 న అవోప వన భోజన మహోత్సవం : మేడ్చల్ కోశాధికారి సతీష్ గుప్త

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) నవంబర్ 14: ఈనెల 16 ఆదివారం నాడు ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్(అవోప) ఆధ్వర్యంలో వనభోజనం మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేసినట్లు శుక్రవారం అవోప మేడ్చల్ జిల్లా కోశాధికారి సతీష్ గుప్త ఒక ప్రకటనలో తెలిపారు. గండిపేట రోడ్ కోకాపేట లోని రాక్వెల్ ఇంటర్నేషనల్ స్కూల్ సమీపంలో గల శ్రీకృష్ణ గోసేవ మండలంలో ఆదివారం ఉదయం ఎనిమిది గంటల నుండి కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. రాష్ట్ర అధ్యక్షులు మలిపెద్ది శంకర్ , జిల్లా అధ్యక్షులు పెండ్యాల నాగరాజు తో పాటుగా ఆర్య వైశ్య అఫీషియన్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ సభ్యులు పెద్దఎత్తున కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ప్రతి ఒక్కరు కుటుంబ సమేతంగా విచ్చేసి వనభోజన మహోత్సవాన్ని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా సతీష్ తెలియజేశారు.



# ఎన్‌టిపిసి రామగుండం 48వ రైజింగ్ డే వేడుకలు....




గోదావరిఖని సెప్టెంబర్-14(విజన్ ఆంధ్ర) ఎన్ టి పి సి రామగుండం 48వ రైజింగ్ డే వేడుకలను శుక్రవారం అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ లో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఈడి (ఆర్%డ%టి) చంద్రన్‌కుమార్ సమంతా జెండా ఆవిష్కరించారు. అనంతరం ఎన్ టి పి సి గీతం, వందేమాతరం గీతాలాపన చేశారు.

ఈడి, రామగుండం, తెలంగాణ జీఎంలు, హెచ్ఆర్ విభాగాధిపతి, యూనియన్ ప్రతినిధులు, ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్, ఎస్సీ/ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్, సీఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ పాల్గొని ప్రసంగించారు. సంస్థ అభివృద్ధి, శ్రమ, క్రమశిక్షణ, సమైక్యతపై వారు దృష్టి సారించారు. సైబర్ సెక్యూరిటీ క్విజ్ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. రాష్ట్రీయ కర్మయోగి జనసేవా భారీ స్థాయి శిక్షణ కార్యక్రమంలో విశేష సేవలందించిన లీడ్, మాస్టర్ ట్రైనర్లను సత్కరించారు. ఈ సందర్భంగా ఈడి మాట్లాడుతూ... ఉద్యోగుల నిరంతర కృషిని అభినందించారు. సేవ, క్రమశిక్షణ, అత్యుత్తమత అనే ఎన్‌టిపిసి విలువల్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఉద్యోగుల సంక్షేమం, సామాజికాభివృద్ధికి సంస్థ కట్టుబడి ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఉద్యోగుల నిబద్ధతను మెచ్చుకున్న ఈడి సంస్థ విలువలను కాపాడుతూ మరింత సేవాభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో ల్యాప్ టాప్ పంపిణి



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 14 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం నాగారం గ్రామంలో బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో అర్హులకు అనాథ పిల్లలకు మరియు చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు ఆర్థికంగా లేని కుటుంబాలకు అండగా బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అండగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా శు క్రవారం రోజున నాగారం గ్రామంలో విద్యార్థినికి ల్యాప్ టాప్ ను ఇజ్జగిరి అనిల్ ఆధ్వర్యంలో అందచేశారు. ఎందరో అనాథ పిల్లలకు చదువుకునే పిల్లలకు బాల వికాస సంస్థ తోడ్పాటు తోడ్పాటునందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్ నిర్మల మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి: శ్వేతారావు తాసిల్దార్

### బాలికలకు సానిటరీ నాప్ కిన్స్ ఉచిత పంపిణీ:- సత్య గివ్ ఫర్ సొసైటీ చైర్మన్



రేగొండనవంబర్ 14 (విజన్ ఆంధ్ర) : కిషోర్ బాలికలకు మెనుస్ట్రూ అండ్ ఐజనిక్ పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని రేగొండ తాసిల్దార్ శ్వేతారావు అన్నారు. శుక్రవారం రోజున లింగాల మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో గివ్ ఫర్ సొసైటీ సంస్థ ఆర్థిక సహకారంతో ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం నిర్వహణలో మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాల ప్రిన్సిపాల్ విజయ గారి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది ఈ సమావేశంలో బాలికలకు ఉచిత సానిటరీ నాప్కిన్స్ పంపిణీ చేసి అనంతరం శ్వేతా రావు మాట్లాడుతూ...

రుతుస్రావ సమస్య వల్ల బాలికలు డ్రాప్ అవుట్స్ అవుతున్నారని తెలిపారు. ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలి అలాగే బాలికలకు సానిటరీ నాప్ కిన్స్ ఉచిత పంపిణీ చేయటం జరిగింది. మన ఆరోగ్యాన్ని మనం కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు. ఆరోగ్యంపై బాలికలకు మహిళలకు స్పష్టమైన అవగాహన కలిగి ఉ ండాలని తెలిపారు. రుతు స్రావ సమస్యను ఎలా ఎదుర్కోవాలో కిషోర బాలికలు రాబోవు తరాలకు తెలియజేయాలని సూచించారు. అవగాహన చాలా ముఖ్య తెలిపారు. మెనుస్ట్రల్ సమస్య ఉందని అనుకోవద్దని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నాప్ కిన్స్ అందచేసిన ఫర్ గివ్ సంస్థ సత్యను అభినందించారు. ప్రాజెక్టు కోఆర్డినేటర్ అనుముల శ్రీనివాస్ మాట్లాడుతూ. విద్యార్థులు అందరూ కూడా మనం ప్రాంతాలలో రసాయనిక పురుగు మందులు తగ్గించి పర్యావరణం కాలుష్యతంగా కాకుండా చూడవలసిన బాధ్యత మన విద్యార్థిల పైన ఉందని వీళ్లు తమ తల్లిదండ్రులకు పురుగు మందులు ఎరువులు తగ్గించే దిశగా అవగాహన కల్పించి చేసి పర్యావరణాన్ని కాలుష్యం కాకుండా చూడాలని తగు సూచనలు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ విజయ మాట్లాడుతూ... విద్యార్థినిలు ఉన్నత చదువులు చదివి ఉన్నత విద్యనభ్యసించి మంచి హోదాను కల్పించే విధంగా ప్రతి ఒక్కరు ఎదగాలని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రజ్వల్ M.I.S ఆఫీసర్ అక్కల రమేష్ పి యు మేనేజర్ సాహితి క్షేత్ర సిబ్బంది తోటకూర సుజాత , లాంసాని రమాదేవి, ఎండి చాంద్ పాషా, దీప ,గీత ,మౌనిక, శ్రీహరి, మహేష్, అఖిల్, గణపతి, రాకేష్, మరియు పాఠశాల ఉపాధ్యాయురాలు బృందం పాల్గొన్నారు...

# కుక్కల బెడదపై వెంటనే చర్యలు చర్యలు తీసుకోవాలి

### - చేవెళ్ళ బిజెపి నాయకులు కమిషనర్ కు వినతి



చేవెళ్ల,నవంబర్ 14 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో వీధి కుక్కల సంచారం పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ.. బీజేపీ నాయకులు శు క్రవారం పురపాలక కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు ఈ సందర్భంగా వారు కాలనీల్లో కుక్కలు గుంపులుగా తిరుగుతూ వృద్ధులు, విద్యార్థులు, మహిళలు బయటికి రాలేని స్థితి ఏర్పడిందని, పందులు, మేకలపై దాడులు జరుగుతున్నాయని కమిషనర్ కు తెలిపారు. కుక్క కాటు ద్వారా రేబీస్ వంటి ప్రమాదకర వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున ప్రజలు భయాందోళనకు గురవుతున్నదన్నారు. ప్రాణనష్టం సంభవించే పరిస్థితులు రాకముందే కుక్కలను నియంత్రించే చర్యలు తక్షణం చేపట్టాలని వారు కమిషనర్‌ను కోరారు. అధికారులు సమస్యను పరిశీలించి వెంటనే చర్యలు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అతెల్లి అనంత్ రెడ్డి, డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి, కుంచం శ్రీనివాస్, మల్గారి మధుకర్ రెడ్డి, బందారి చంద్రశేఖర్ రెడ్డి, అశోక్, మిట్టు, అల్లాడ అభిషేక్ రెడ్డి, వెంకటేష్ పాగ, వడ్డేగని, శివ, శ్రీకాంత్, చాకలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సహకార వ్యవస్థ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక ఎమ్మెల్యే జీఎస్సార్..

### లిచైర్మన్ విజ్జన్ రావు తో కలిసి ఎమ్మెల్యే జెండా ఆవిష్కరణ.లి

రేగొండ,నవంబర్14( విజన్ ఆంధ్ర): దేశంలో సహకార వ్యవస్థ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం 72 వ, అఖిల భారత సహకార వారోత్సవాల సందర్భంగా రేగొండ మండలం కేంద్రంలోని ప్రాథమిక సహకార కార్యాలయంలో డి సి ఓ వాల్యా, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, సీఈవో కోడూరి జగన్ ఆధ్వర్యంలో 72వ సహకార వారోత్సవాల్లో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ.. సహకార వ్యవస్థ సహకారం అనేది అభివృద్ధికి ఆధ్యార్ధం అని,సహకార వ్యవస్థ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలా నిలుస్తోందనీ అన్నారు. రైతు, కార్మికుడు, చిన్న వ్యాపారవేత్త వీరి అభివృద్ధిలో సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ప్రభుత్వం సహకార రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి పలు కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ప్రతి గ్రామంలో సహకార భావన పెంపొందితే ఆ గ్రామం ఆర్థికంగా ఎంతో బలపడుతుంది అన్నారు. యువత ఈ రంగంలో ముందుకు రావాలని,ఆధునిక సాంకేతికతను అవలంబిస్తూ సంఘాలు తమ సేవలను విస్తరించాలి" అని సంబంధిత అధికారులకు సూచించారు. సహకార వారోత్సవాలు మనకు సహకారం,ఐకమత్యం, సామాజిక బాధ్యతలను14న, పండిట్ జవహర్లాల్ నెహ్రూ జన్మదినంతో పాటు గ్రంథాలయ వారోత్సవాలు, సహకార వారోత్సవాలు వారం రోజులపాటు నిర్వహించే వేడుకలని, అన్ని సంఘాలు ప్రజలకు మరింత దగ్గరగా సేవలందించాలి" అని ఎమ్మెల్యే గండ్ర పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిఓ వాల్యా తో పాటు ఉమ్మడి రేగొండ మండల పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గూటోజు



కిష్టయ్య, ఎంపీడీవోలు ఎం వెంకటేశ్వరరావు, గడ్డం రాంప్రసాదరావు, బొగ్గులోని జాతర చైర్మన్ గంగుల రమణారెడ్డి, మాజీ ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి,రేగొండ మండల పార్టీ అధ్యక్షులు ఇప్ప కాయల నరసయ్య, కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు మోడెం ఉమేష్ గౌడ్, మటక సంతోష్, జిల్లా ఉపాధ్యక్షులు సూరం వీరేందర్, సూధనబోయిన ఓం ప్రకాష్, కట్టంగూరు మనోహర్ రెడ్డి, మేకల బిక్షపతి, ఒబిసి మండల పార్టీ అధ్యక్షులు వీరబ్రహ్మం, బానోతు రవీందర్, మాజీ ఎంపీటీసీలు మైస సుమలత బిక్షపతి, పట్టెం శంకర్ , చిగురు మామిడి కుమారస్వామి,మాజీ సర్పంచులు బొజ్జం రవి, నాంసాని రాంబాబు,పాత పెల్లి సంతోష్ ,క్యాతం సదయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు తోట రఘు, నిమ్మల విజేందర్, మండల నాయకులు కొలెపాక ప్రసంగి, కోలపాక సాంబయ్య, రౌంటల సదానందం,మాజీ చైర్మన్ వెంకటస్వామి, సొసైటీ సిబ్బంది శ్రీకాంత్ చారి, సంతోష్ ,గ్రామ కమిటీల నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 8న ప్రజా ప్రభుత్వ రెండో వార్షికోత్సవం

ప్రతినిధులను ఆహ్వానించండి. వివిధ దేశాల ప్రతినిధులు వస్తున్న నేపథ్యంలో సెక్యూరిటీ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లు, ఇతర అంశాలపై ఎప్పటికప్పుడు ఉ పముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్షలు నిర్వహిస్తారు. గ్లోబల్ సమ్మిట్ విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి.

ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా డిసెంబర్ 8,9 న రెండు రోజులపాటు నిర్వహించే Telanaga Rising Global Summit- 2025 పై చర్చ.

ఈ చర్చలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, డీజీపీ శివధర్ రెడ్డి, వివిధ శాఖల ఉ న్నతాధికారులు తదితరులు హాజరయ్యారు.

# చట్టబద్ధలేని లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి

- ఉమ్మడి గాదిగూడ మండల కేంద్రంలో ఆదివాసులు భారీ ర్యాలీ

- వలస వచ్చిన లంబాడాల ఏజ్జన్సీ సర్టిఫికెట్లతో పాటు సేవాదాస్ నగర్ కు చెందిన 21 కుటుంబాల ఆహార భద్రత కార్డులు వేంటనే రద్దు చేయాలి



గాదిగూడ,నవంబర్ 14(విజన్ ఆంధ్ర ): లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే వరకు ఉద్యమిస్తామని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు పెందోర్ దాదిరావ్, ఝరి గాదిగూడ రాయి సెంటర్ల సార్మేడి లు అన్నారు. శుక్రవారం ఆదివాసీల అనుబంధాల సంఘాలతో కలిసి మారేగాం గ్రామం నుంచి మండల తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అనుబంధా సంఘాల నాయకులు మాట్లాడుతూ నిజమైన ఆదివాసులకు అందాల్సిన అభివృద్ధి, సంక్షేమ, రిజర్వేషన్ ఫలాలను లంబాడాలు అనుభవిస్తున్నారు అని అన్నారు. లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని ఉద్యమ కార్యాచరణ సిద్ధం చేశామాన్నారు. నవంబర్ 23న ఉట్నూర్ జరిగే ఆదివాసుల ధర్మాయుద్ధ మహా సభకు భారీ ఎత్తున తరిలి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల కేంద్ర పరిధిలో ఉన్న సేవాదాస్ నగర్ కు చెందిన 21లంబాడి కుటుంబాల కాస్ట్ సర్టిఫికెట్ లతో పాటు రైషన్ కార్డులు రద్దు చేసి ఆదివాసులకు న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. ఒక్కవేల 3రోజులలో రైషన్ కార్డులు రద్దు చేయకపోతే ఆదివాసులంత భారీ ఎత్తున తరిలి వచ్చి తహసీల్దార్ ముట్టడిస్తామని హెచ్చరించారు. రాయి సెంటర్ సార్మేడీలు జంగ్నాక్ భీంరావ్,మండాడీ దౌలత్ రావ్,గితేధర్ కొడప జాకు,ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు పెందోర్ సంతోష్,తుడుందెబ్బ అధ్యక్షులు మాడవి చంద్రహరీ, ప్రధన్ సమాజ్ మండల అధ్యక్షులు కొడప దేవురావ్,కొలం సంఘం మండల అధ్యక్షులు సిడాం దేవురావ్,మాజీ తుడుందెబ్బ అధ్యక్షులు పూసం బాధిరావ్, ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు కనక ప్రభాకర్, నటరాజ్,శంకర్,మాజీ సర్పంచ్ లు జైవంత్ రావ్,మెస్రం దేవురావ్, మాజీ ఎంపీటీసీ లు సిడాం నాగోరావ్,మాధు,పాండురంగ్,ఆదివాసీ అనుబంధ సంఘాల నాయకులు ఆదివాసీలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# వందల ఎకరాలు హాం ఫట్..
# వేల కోట్లల్లో ఆదాయం..!!

పదోన్నతి పొందిన అధికారి మీద ఇంత తీవ్రమైన విమర్శలు రావడం వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తోందని ప్రజలు బాహటంగానే విమర్శలు గుప్పిస్తున్నారు. ఉపేందర్ రెడ్డి పై వెంటనే విజిలెన్స్ విచారణ ప్రారంభించి, విచారణ పూర్తయ్యే వరకు ఆయనను విధుల నుంచి తప్పించాలని, కీసర రెవెన్యూ డివిజన్‌లో జరుగుతున్న భూకబ్జాలను అరికట్టేందుకు ప్రభుత్వ చర్యలు తీసుకోవాలని ప్రజలు, సామాజిక కార్యకర్త బక్క జడ్సన్ డిమాండ్ చేస్తున్నారు.

**సాదాబైనాల పేరుతో అసలు భూమికి ఎసరు పెట్టిన వైనం....**

బొమ్మరాసి పేట, శామిర్‌పేట పరిధిలోని విలువైన భూములపై కొంతమంది అక్రమార్కులు కన్నేశారనే విషయం వెలుగులోకి వచ్చింది. వారికి మార్గం సుగమం చేసేందుకు అర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి కోర్టు తీర్పులు ఉన్నా, పాత రికార్డులు స్పష్టంగా ఉన్నా 'సాదాబైనా' పేరుతో పాత రికార్డులు లేని వ్యక్తులకి నకిలీ హక్కులని కల్పించి, అసలు యజమానుల భూములకే పంగనామాలు పెట్టారని ఆరోపణలు గుప్పిస్తున్నారు.

**విజిలెన్స్ రికార్డులు ఉన్నా - పదోన్నతి ఎవరి దయతో...!!**

ఉపేందర్ రెడ్డి గతంలో పలుచోట్ల వివాదాలకు, ఫిర్యాదులకు కేంద్రబిందువుగా నిలిచిన విషయం అధికార వర్గాలకు పెద్ద విషయం కాదు అన్నట్లుంది. టెబులు మీద దుమ్ము పట్టిన విజిలెన్స్ రిపోర్టులు ఉన్నా,

సస్పెన్షన్ సిఫార్సులు ఉన్నా ఇలాంటి వాళ్లకే పదోన్నతి త్వరగా వస్తుందని ఒక మాజీ రెవెన్యూ అధికారి వాక్యానించడం గమనార్హం. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన అధికార పదవి చివరికి రాజకీయ అండతోనే పదోన్నతి వస్తుందని ఇప్పుడు అధికార వర్గాల్లో ఆవేదన వ్యక్తమవుతోంది.

**ముఖ్యమంత్రి మనిషే అండ ఉండగా. కోర్టు తీర్పులు బేకాతర్...!!**

పాలన వ్యవస్థను కాపాడాల్సిన వ్యక్తికి ముఖ్యమంత్రి కార్యాలయం వరకూ లింకులు ఉన్నాయన్న ప్రచారం జరుగుతున్నాయి. ముఖ్యమంత్రి అనుచరుడు అండ ఉన్నాడనే నేపథ్యంలో

కోట్ల విలువైన భూములు కబ్జాకు గురవుతున్నా న్యాయ వ్యవస్థ ఆదేశాలే అమలు కాని పరిస్థితి ఏర్పడటంతో పైనుండి అండ ఉంది. ఎవరు ఏం చేస్తారు...?" అనే అహంకారంతో వ్యవహరిస్తున్నాడని ఆరోపణలు గుప్పుమనడంతో

కీసర ఆర్డీవో చుట్టూ తిరుగుతున్న ఆరోపణలు ఒక దశలో స్పష్టమవుతున్నాయి. ఈ అధికార-న్యాయ తీర్పులన్నీ నకిలీ సాదాబైనామాలను రద్దు చేసి, భూముల హక్కులు భూ యజమానులదేనని స్పష్టంగా పేర్కొన్నాయి.

**కోర్టులు రద్దు చేసిన కీలక నిర్ణయాలు...**

**-ఆర్డీవో (ఈస్ట్ డివిజన్, ఆర్.ఆర్): -2/2183/1998 -12-04-1999**

**-ఆర్డీవో (ఈస్ట్ డివిజన్, ఆర్.ఆర్): -2/21 38/1999 - 14-06-1999**

**-ఆర్డీవో (ఈస్ట్ డివిజన్, ఆర్.ఆర్):-2/6004/1997 నుండి 6013/1997 -30-04-1998**

**-ఆర్డీవో (మల్కాజిగిరి డివిజన్): -2/206/2014 -21-04-2016**

**జాయింట్ కలెక్టర్, ఆర్.ఆర్:** D5/5188/1998-24-05-1999

**ఏపీ హైకోర్టు:** W.P No.22557/1999 **(తర్వాత వెనక్కితీసుకోవడంతో దిగువ ఆర్డర్లు అమల్లో)**

**- తెలంగాణ హైకోర్టు:** W.P Nos. 17550/2021, 489/2022, 490/2022, 491/2022

**కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డిపై విజిలెన్స్ దర్యాప్తు చేయాలి : బక్క జడ్సన్, మాజీ ఏఐసీసీ సభ్యులు, ఆంధ్ర ప్రదేశ్ వికలాంగుల సంస్థ మాజీ చైర్మన్ -**

అక్రమ భూమాఫియాకు సహరించి వందల ఎకరాలను సాదాబైనామా పేరుతో కొల్లగొట్టిన అక్రమార్కులకు సహరించిన కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డిపై తక్షణ విజిలెన్స్ దర్యాప్తు చేసి సస్పెండ్ చేసి,కోర్టు ఆదేశాలు అమలు చేసి అసలైన పట్టా దారులకు న్యాయం చేయాలి.



బక్క జడ్సన్, మాజీ ఏఐసీసీ సభ్యులు

# వర్ని మండల కేంద్రంలో జూబ్లీహిల్స్ నవీన్ యాదవ్ గెలుపు సంబరాలు




**పిసిసి డెలిగేట్ కు స్వీట్ తినిపిస్తున్న వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా......**

బాన్సువాడ నవంబర్ 14 (విజన్ ఆంధ్ర). వర్ని మండల కేంద్రంలో శుక్రవారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం సాధించడంతో కాంగ్రెస్ నాయకుల సంబరాలు. బాన్సువాడ నియోజకవర్గంలోని వర్ని మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ గెలిచిన సందర్భంగా బాణాసంచా పేల్చి స్వీట్లు తినిపిస్తూ సంబరాలు చేసుకోవడం జరిగింది. అనంతరం మండల కేంద్రంలో బైక్ ర్యాలీ చేపట్టడం జరిగింది. వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా, పిసిసి డెలిగేట్ డాక్టర్ కూనీపూర్ రాజారెడ్డి. మాట్లాడుతూ. ఉప ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అభివృద్ధికే ప్రజలు ఓటు వేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ల కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేమాని వీర్రాజు, సొసైటీ చైర్మన్ సాయిబాబా, మహమ్మద్ భారీ, గంగా ప్రసాద్, కళాలగిరి, వెలగపూడి గోపాల్, అజయ్, కిషన్, నరేడ్ల సాయిలు, కొత్తల్ల రాములు, అహ్మద్, చంద దత్తు, బాలాగౌడ్, రమేష్ గౌడ్, గజ్జల సాయులు, మారుతి, భీమాశంకర్, సత్తర్, పెద్ద సాయులు, గఫర్, యునుస్, మొగులయ్య, చందు, కాశీ, కన్నెరామ్, సాధిక్ పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి:దేవి సత్యం...

గోదావరిఖనిరూరల్. లక్షెట్టిపేట. నవంబర్. 14(విజన్ఆంధ్ర)తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో లక్షెట్టిపేట్ మున్సిపాలిటీలో పనిచేస్తున్నటువంటి మున్సిపల్ కార్మికులను అధికారులు ఆదివారాలు సెలవు ఇవ్వకుండా నెల రోజులు పని చేస్తున్న అధికారులు. దేశంలో ఎక్కడ లేనటువంటి విధానాన్ని లక్షట్పేట్ మున్సిపాలిటీలో అమలు చేస్తున్నారు కాబట్టి మంచిర్యాల జిల్లాలోని ఉన్న ఏడు మున్సిపాలిటీలలో అత్యవసరము తప్ప ఆదివారాలు మున్సిపల్ కార్మికులు విధులు నిర్వహించే విధానం ఎక్కడ లేనందున లక్ష్మపేట మున్సిపాలిటీలో కూడా ఇకనుండి ఆదివారాలు సెలవు ఇవ్వాలని. కొత్తగా ఏర్పడిన అటువంటి మున్సిపాలిటీలో జిఓ ఎంఎస్ నెంబర్ 14 ప్రకారంగా ట్రాలీ. డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్నటువంటి డ్రైవర్లకి డ్రైవర్ల వేతనాలు ఇస్తున్నారు,లక్షెట్టిపేట్ మున్సిపల్ లో కూడా ట్రాలీ మరియు ట్రాక్టర్ల డ్రైవర్లకి డ్రైవర్ వేతనాలు ఇవ్వాలని. శుక్రవారం తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్టు కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు దేవి సత్యం. లక్షెట్టి పేట్ మున్సిపల్ అధ్యక్షులు ఆవునూరు లింగయ్య ఆధ్వర్యంలో లక్షట్పేట్ మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం ఇచ్చి సమస్యలు పరిష్కరించాలని. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఆవునూరి సత్తయ్య,శేఖర్,మొగిలి,కృష్ణ తదితరులు పాల్గొన్నారు....



# ప్రభుత్వం తక్షణమే నిర్మాణ పనులు చేపట్టాలి

## -రేకొండలో లోలెవెల్,హైలెవెల్ కాజ్ వే నిర్మాణ పనులు చేయాలని మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ధనసరి అనసూయ(శీతక్క)లకు లేఖ వ్రాసిన సిపిఐ నేత,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి..



చిగురుమామిడి,నవంబర్14 (విజన్ ఆంధ్ర ):కరీంనగర్ జిల్లా మానకొండూరు నుండి హుస్నాబాద్ వెళ్లే రహదారి 2020 సంవత్సరంలో కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిని ప్రజలు,ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆనాటి ప్రభుత్వం చిగురుమామిడి మండలం రేకొండ మొగిలిపాలెం గ్రామానికి వెళ్ళే రహదారిలో లో లెవెల్ కాజ్ వే రేకొండ గ్రామంలోని ఊర చెరువు మత్తడి హై లెవెల్ కాజ్ వే నిర్మాణ పనులను టెండర్స్ పిలిచి ఇప్పటివరకు అట్టి పనులు ప్రారంభించలేదని ఆ నిర్మాణాలు చేపట్టకపోవడం మూలంగా ఇటీవల కురిసిన మొ%శీ%థా తుఫాను వల్ల రేకొండ, మొగిలిపాలెం,పెద్దమ్మపల్లి గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని, హుస్నాబాద్ నుండి మానకొండూరు వెళ్లే ప్రజలు ప్రయాణికులు కూడా ఆ రోడ్డు మార్గాన ప్రయాణించలేకపోయారని, పనులు మంజూరు అయ్యి టెండర్ స్థాయిలో నిలిచిపోయినందున తక్షణమే నిర్మాణ పనులు చేయుటకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి వ్రాసిన లేఖను మంత్రి కార్యాలయంలో అందజేయడం జరిగిందని చాడ వెంకటరెడ్డి తెలిపారు.రేకొండ నుండి ఏక్లాస్ పూర్ వెళ్లే రహదారిపై కాజ్ వే నిర్మాణ పనులు మంజూరయి,టెండర్ అయి మూడు సంవత్సరాలు గడుస్తున్నా పనులు చేపట్టక పోవడం మూలంగా కొద్దిపాటి వర్షం కురిసిన తొక్కుడు బండ వద్ద ఉన్న వాగు ప్రవహిస్తుండడంతో రెండు గ్రామాల ప్రజలకు రాకపోకలు నిలిచిపోతున్నాయని ప్రజలు,వ్యవసాయ బావుల వద్దకు వెళ్లే రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని,రేకొండ నుండి ఏక్లాస్ పూర్ వరకు కాజ్ వే నిర్మాణానికి 29 లక్షల రూపాయలు,ఏక్లాస్ పూర్ నుండి స్మశాన వాటిక వరకు 4.70 లక్షల రూపాయలు మంజూర చేయబడి అట్టి పనులకు రెండు సంవత్సరాల క్రితం శంకుస్థాపన చేయబడ్డాయని,టెండర్స్ పిలిచి కాంట్రాక్టర్ తో అగ్రిమెంట్ కూడా అయ్యిందని, కానీ పనులు మాత్రం ప్రారంభించలేదని,మొ%శీ%థా తుఫాను వచ్చినప్పుడు వరద ప్రవాహం పెరిగిపోయి అందులో రెండు ఆవులు, దూడలు కొట్టుక పోయి చనిపోవడంతో రెండు లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని,పంచాయతీరాజ్ శాఖ తక్షణమే చొరవ తీసుకొని కాజ్ వే నిర్మాణ పనులను చేపట్టాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కార్యాలయంలో అందించడం జరిగిందని చాడ వెంకటరెడ్డి తెలిపారు.

# నియోజకవర్గ అభివృద్ధికై అహర్నిశలు కృషి



పరిగి, నవంబర్ 14(విజన్ ఆంధ్ర ): పరిగి నియోజకవర్గ అభివృద్ధికై అహర్నిశలు కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిగి మున్సిపల్ అభివృద్ధికై 20 కోట్ల రూపాయల నిధులు తీసుకరావడం జరిగిందన్నారు. 25 కోట్ల రూపాయలు ఇప్పటికే టెండర్ దశలో ఉన్నాయన్నారు.16 కోట్ల రూపాయలతో త్రాగునీటి కోసం వాటర్ ట్యాంకులు మరియు పైప్ లైన్ నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. మున్సిపల్ ఆధ్వర్యంలో 30 లక్షలతో ఓపెన్ జిమ్ కొరకు ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు.పరిగి పట్టణానికి దగ్గరగా ఉన్న కొన్ని ప్రాంతాలు హెచ్ హెమ్ డి ఎ పరిధిలోకి రావడం వల్ల మరిన్ని నిధులు మంజూరు అవుతాయని తెలిపారు. అదేవిధంగా పరిగి పట్టణంలో ఒక అధునాతనమైన పార్కుతో పాటు జాఫర్ పల్లి వద్ద 140 ఎకరాలలో అర్బన్ పార్కు నిర్మిస్తున్నామని అన్నారు. లక్నాపూర్ లో టూరిజం ఏర్పాటు కోసం 5 కోట్లు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని ఇప్పటికే 2 కోట్లు మంజూరు అయ్యాయని తెలియజేశారు. హెచ్ ఎం డి ఎ ఆధ్వర్యంలో మరిన్ని ప్రతిపాదనలు చేస్తున్నామన్నారు. రంగాపూర్ నుండి రేడియల్ రోడ్డు ఓ ఆర్ ఆర్ కి అనుసంధానం చేస్తూ హైబ్రిడ్ గోల్డ్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం పరిగి ప్రాంతం నుండి పోతుంది. అదేవిధంగా ఇంకో రేడియల్ రోడ్డు లగచర్ల వరకు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు.

**-మిర్జగూడ ఆర్టీసీ బస్సు ప్రమాదం బాధాకరం ..**

చేవెళ్ల-మీర్జాపూర్ బస్సు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.7 లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రభుత్వం అందజేసిందని, క్షతగాత్రులకు అన్ని విధాలుగా వైద్య చికిత్స అందజేస్తున్నామని తెలిపారు.ఇలాంటి సంఘటన జరగడం చాలా దురదృష్టకరం. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది అని అన్నారు.అదేవిధంగా, ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా రహదారి పనులను వేగవంతం చేసి,భద్రతా చర్యలను మరింత బలోపేతం చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురామ్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రగడ్డపల్లి కృష్ణ, సీనియర్ నాయకులు పార్థసారథి పంతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం..



## దౌల్తాబాద్‌లో కాంగ్రెస్ నాయకుల సంబరాలు..

రాయపోల్, నవంబర్ 14(విజన్ ఆంధ్ర) జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయం నేపథ్యంలో దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు,నాయకులు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. స్థానిక శివాజీ చౌరస్తాలో నాయకులు పరస్పరం మిఠాయిలు పంచుకుని, టపాకాయలు కాలుస్తూ ఆనందాన్ని వ్యక్తం చేశారు.మండల అధ్యక్షుడు పడాల రాములు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా మరోసారి ఎగరవేసిన విజయం కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని పేర్కొన్నారు.

ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి,ఎస్సీ సెల్ అధ్యక్షుడు బండారు లాలు, సీనియర్ నాయకులు కర్నాల శ్రీనివాస రావు,టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి,రైతన్న,మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్, భద్రయ్య,ఆది బాలకృష్ణ,దుద్దేడ స్వామి, బాల శేఖర్ రెడ్డి,శ్రీనివాస్,సాయిలు,తలారి నర్సింలు,శ్రీనివాస్,బండి కృష్ణ తదితరులున్నారు..

# విక్టరీ హైస్కూల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

## ప్రిన్సిపల్ కటకం రాజు చే విద్యార్థులకు బహుమతులు





రేగొండ,నవంబర్14 (విజన్ ఆంధ్ర): బాలల దినోత్సవ వేడుకలను ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రేగొండ మండల కేంద్రంలోని విక్టరీ హైస్కూల్లో పాఠశాల ప్రిన్సిపాల్ కటకం రాజు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థులతో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. బాలల దినోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థులకు లి"ఫ్యాన్సీ డ్రెస్ షోను"లి నిర్వహించారు. విక్టరీ హైస్కూల్లో నిర్వహించినపాలన దినోత్సవం లో ముందుగా నెహ్రూ చిత్రపటానికి ప్రధాన ఉపాధ్యాయులు కటకం రాజు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రధాన ఉపాధ్యాయులు కటకం రాజు పిల్లలకి నెహ్రూ జీవితంలోని విశేషాలను వివరించారు.దేశ స్వాతంత్ర%శీ% కోసం నెహ్రూ చేసిన పోరాటం, స్వాతంత్రం అనంతరం దేశానికి ప్రధానమంత్రిగా ఆయన చేసిన సేవలను విద్యార్థులకు రాజు వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఫ్యాషన్ షో, పలు సాంస్కృతిక ప్రదర్శనలు కార్యక్రమాలు విద్యార్థులను తల్లిదండ్రులను ఉపాధ్యాయులను కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడంతో పాటు స్వీట్స్, పండ్లు, మిఠాయి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు సంతోష్, రాకేష్, అరుణ, శిరీష, మౌనిక, అనురాధ, శైలజ, శృతి మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జవహర్‌లాల్ నెహ్రూ జయంతి



వేములవాడ టౌన్ నవంబర్ 14 (విజన్ ఆంధ్ర) :రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భారతదేశ మొదటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఇన్‌చార్జి ప్రిన్సిపల్ ఆర్. శేఖర్ మాట్లాడుతూ, "నేటి బాలలే రేపటి పౌరులు. కాబట్టి పిల్లలు మొబైల్ ఫోన్ల ద్వారా సమయం వృథా చేయకూడదు. దురలవాట్లకు దూరంగా ఉండాలి. మంచి నైతిక విలువలు నేర్చుకొని, తల్లిదండ్రులు, గురువులు, దేశం పట్ల గౌరవంతో ఉండాలి" అని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపల్ ఆర్. శేఖర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రవీందర్, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనకు జూబ్లీహిల్స్ ప్రజలు బ్రహ్మరథం: ఎమ్మెల్యే

## -పరిగిలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

పరిగి, నవంబర్ 14(విజన్ ఆంధ్ర ): జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో ఘన విజయం సాధించడంతో పరిగి పట్టణంలోని అమరవీరుల చౌరస్తా వద్ద పరిగి ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని పటాకులు పేల్చి,మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రెండేళ్లుగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలనకు జూబ్లీహిల్స్ ప్రజలు బ్రహ్మరథం పట్టారని అన్నారు. బిఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులు ఎన్నో విమర్శలు చేసినా అవన్నీ ప్రజలు నమ్మలేదని మంచి పాలనకు మద్దతుగా జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థిని ఘన విజయం దిశగా నడిపించారు" అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నేటి బాలలే రేపటి పౌరులు

## ఘనంగా బాలల దినోత్సవం



హుజూర్ నగర్ నవంబర్ 14 (విజన్ ఆంధ్ర) నేటి బాలలే రేపటి పౌరులు అని సర్వమత సామాజిక సేవా సంఘం జనరల్ సెక్రెటరీ ఎస్కే జానీ పాషా అన్నారు. పండిట్ జవహర్లాల్ నెహ్రూ జన్మదిన సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలను మఠంపల్లి మండల వ్యాప్తంగా వివిధ పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో సర్వమత సామాజిక సేవ సంఘం వారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పాఠశాలలో స్వీట్లు పంపిణీ చేసారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సంఘం అధ్యక్షులు వాహబ్ ప్రధాన కార్యదర్శి ఎస్కే జానీ పాషా మాట్లాడుతూ

నేటి చిన్నారులే రేపటి పౌరులు. వాళ్లకు మంచి ప్రాతినిధ్యం కల్పించాలనీ పిల్లల అభివృద్ధి దేశ భవిష్యత్తు కోసం కీలకం. విద్య, సురక్షిత వాతావరణం, పౌష్టికాహారం, ప్రోత్సాహం ద్వారా పిల్లలు ఆరోగ్యంగా ఎదిగి, సమాజానికి బలం కావాలని బాలల దినోత్సవం నిర్వాహకం నవంబర్ 14న చాచా నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవం జరుపుకుంటు న్నామని. ఈ సందర్భంగా పాఠశాలల్లో పిల్లల కోసం పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది పిల్లలు ప్రత్యేకంగా జాతీయ నాయకుల వేషధారణలు అందరిని ఆకట్టుకున్నాయి.

# సిఐటీయూ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

మందమర్రి, నవంబర్ 14(విజన్ ఆంధ్ర) : మందమర్రి లో ఈ నెల నిర్వహించనున్న సిఐటీయూ 17వ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, జనరల్ సెక్రటరీ మందార నరసింహారావు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని రామకృష్ణాపూర్ పట్టణంలోని స్థానిక యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశం రాజిరెడ్డి మాట్లాడారు. గత కొన్ని సంవత్సరాలుగా సింగరేణిలో సొంతింటి కలతో పాటు ఇతర అనేక సమస్యల పైన కార్మికులందరికీ అవగాహన కల్పిస్తూ పోరాటాలు చేస్తున్నామని,యూనియన్లను ఐక్యం చేసి పలు ఐక్య పోరాటాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మహాసభలో సింగరేణి పరిరక్షణకు అనేక తీర్మానాలు చేయనున్నామని,భవిష్యత్తులో అన్ని కార్మిక సంఘాలను సైతం కలుపుకొని మరిన్ని పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని



తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ వెంకట స్వామి,అల్లి రాజేందర్, ఉపాధ్యక్షులు వడ్లకొండ ఐలయ్య, రామగిరి రామస్వామి,ఆర్జీవన్ బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఆరెపల్లి రాజమౌళి,మండే శ్రీనివాస్,మందమర్రి ఏరియా ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొలంగూడ సాటిలైట్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

గాదిగూడ, నవంబర్ఎ 14(విజన్ ఆంధ్ర):నేటి బాలూరే రేపటి పౌరులుగా ఎదగాలని శుక్రవారం మండల కేంద్రంలోని సాటిలైట్ కొలంగూడ పాఠశాల ప్రాథనోపాధ్యాయులు బింజీ అధ్యక్షణ మాజీ ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకను ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరుపుకున్నారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా ఎస్సిఆర్పి కే. ఈటా ఝరి కాంప్లెక్స్ ప్రాథనోపాధ్యయులు రాథోడ్ రవీందర్ సీఆర్పీ కైలాష్ పాల్గొని జవాలాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రధానోపాధ్యాయులు భీంజీ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలను అలవర్చుకోవాలని సూచించారు. కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రాథోడ్ రవీందర్ మాట్లాడుతూ పిల్లలు దేశ భవిష్యత్తుకు పునాదులని, వారి బంగారు భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలని కోరారు. విద్యార్థులు



ఉల్లాసంగా, ఉత్సాహంగా నృత్యాలు, పాటలు, నాటికలతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి అందరినీ అలరించారు. ఈ సందర్భంగా పలు క్రీడాపోటీలను నిర్వహించి,విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ బాలల దినోత్సవ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయ బృందం సభ్యులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్లతో పేదల సొంతింటి కల నెరవేరింది..... పగడాల మంజుల

కారేపల్లి,నవంబర్ 14(విజన్ ఆంధ్ర) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం



సొంత జాగా ఉండి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసి సొంతింటి కలను నెరవేరుస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల అభిప్రాయపడ్డారు. ఖమ్మం జిల్లా సింగరేణి మండల పరిధిలోని మాణిక్యారం గ్రామంలో కొత్తూరి శ్రీనివాసరావు-రాధ దంపతుల పేరుతో మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు శుక్రవారం ముగ్గు పోసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పగడాల మంజుల మాట్లాడుతూ మండల వ్యాప్తంగా తొలి విడుతలో 700 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన పేదవారిని గుర్తించి ఇందిరమ్మ గ్రామ కమిటీల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసి బిల్లులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కమిటీ సభ్యులు ఈదర చలపతిరావు, చాగంటి వెంకటేశ్వర్లు,భూక్యా వాచ్య, మాజీ సొసైటీ చైర్మన్ ఈసాల నాగేశ్వరావు,గ్రామ పెద్దగ్రామ పెద్ద సూర సుబ్బారావు,సొసైటీ డైరెక్టర్ కొత్తూరి రామారావు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

కోరుట్ల అర్బీ, నవంబర్ 14 ( విజన్ ఆంధ్ర ) : జగిత్యాల జిల్లా మెట్ పల్లి డివిజన్ పరిధిలోని ఆత్మ నగర్, ఆత్మకూర్, జగ్గసాగర్, ఇబ్రహీంపట్నం, అమ్మక్కపేట గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. కొనుగోలు చేసిన వరి ధాన్యం వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని వరి ధాన్యం కొనుగోలు నిర్వాహకులకు ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం నాణ్యత ప్రమాణాలకు రాగానే వెంటనే తూకం వేసి, కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం నాణ్యత ప్రమాణాలను పరీక్షించి, నాణ్యమైన ధాన్యాన్ని తేమశాతం 17% వచ్చిన వెంటనే కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, రైతులకు 24/48 గంటలలోగా చెల్లింపులు జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్, తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు అవసరమైన మేరకు అందుబాటులో ఉండాలని నిర్వాహకులకు సూచించారు. రైస్ మిల్లుల వద్ద ఎటువంటి జాప్యం లేకుండా వాహనాల నుండి అన్ లోడింగ్ అయ్యేలా చూడాలని, హమాలీల సమస్య లేకుండా తగు జాగ్రత్తలు వహించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన మౌళిక వసతులు



కల్పించాలన్నారు. వరి ధాన్యం గ్రేడ్ ' ఏ ' రకానికి రూ. 2389/-, సాధారణ ధాన్యం రకానికి రూ. 2369/-, సన్నరకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 500/- బోనస్ ప్రభుత్వం అందిస్తుందని రైతులకు తెలిపారు. ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలను సందర్శించి, సెంటర్ నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ, ఎటువంటి ఇబ్బందులు జరుగకుండా కొనుగోల్లు సజావుగా జరిగే విధంగా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. కలెక్టర్ వెంట మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్, డిఆర్డీవో రఘువరన్, డిటిసిఎస్ శ్రీనివాస్, తహశీల్దార్లు నీతా, వరప్రసాద్, ఆర్ఐ లు, ఏవో లు, ఎపిఎం లు, సంబంధిత అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితంపై చేవెళ్ల కాంగ్రెస్ సంబరాలు

చేవెళ్ల,నవంబర్ 14 (విజన్ ఆంధ్ర): జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ విజయం ప్రజల విశ్వాసానికి నిదర్శనం అని స్థానిక కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ అత్యధిక మెజార్టీతో ఘనవిజయం సాధించడంతో శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక సంబరాలు నిర్వహించారు. టపాకాయలు పేల్చి, ఒకరికి ఒకరు స్వీట్లు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు. ఈ ఉపఎన్నికల్లో నవీన్ యాదవ్ మొత్తం 98,988 ఓట్లు సాధించగా 24,711 ఓట్ల మెజార్టీ పార్టీకి లభించిన విజయాన్ని మరింత ప్రతిష్టాత్మకంగా నిలిపిందని నాయకులు అభిప్రాయపడ్డారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో మరింత నమ్మకం పెరుగుతోందని తెలిపారు. కార్యక్రమంలో దేవర వెంకటరెడ్డి, బందారి ఆగిరెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, గోనే ప్రతాపరెడ్డి, పాండు యాదవ్, పడాల ప్రభాకర్, మధుసూదన్ గుప్తా, శ్రీనివాస్ గౌడ్, మద్దెల శ్రీనివాస్, జగన్ గౌడ్, ఖదీర్ హుస్సేన్, గుండాల రాములు, గజ్జల యాదయ్య, బురాన్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

